

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

కష్టాల్లో ఉన్నప్పుడు 52 రోజులుగా ప్రజలు స్వచ్ఛందంగా ఎక్కడికక్కడ సంఘీభావం తెలుపుతూ పూజలు, ప్రార్థనలు చేసినందుకు వారికి ధన్యవాదాలు, వారు చూపిన అభిమానం జీవితంలో మరువలేను. తెలుగు ప్రజలందరికీ మన:పూర్వకమైన నమస్కారాలు.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

ఇద్దరు డీఎస్పీలను పెట్టాలన్న సీఐడీ అభ్యర్థనను తిరస్కరించిన హైకోర్టు

3

జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు శాశ్వతంగా ఇంటికి పంపాలి: పురంధేశ్వరి

3

విషయం లేని అడ్డగోలు మాటలు: సజ్జల తీరుపై టీడీపీ నేత జవహర్ ధ్వజం

6

# సైకోకి షాక్!

- జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యమెందుకు?
- సీఎం జగన్ తో పాటు సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు
- కేసుల దర్యాప్తులో అసాధారణ జాప్యంపై రఘురామ పిటిషన్
- విచారణ ముందుకు సాగకుండా ఇప్పటి వరకు వందలాది డిశ్చార్జి పిటిషన్లు

2

తనకున్న దోపిడీ జబ్బు ఎదుటివారికి ఉన్నట్లుగా భ్రమించే విచిత్రమైన మానసికరోగంతో బాధపడుతూ రాజకీయ ప్రత్యర్థులను తప్పుడు కేసులతో వేధిస్తున్న సైకో ముఖ్య మంత్రి జగన్ రెడ్డి పాపాలపుట్ట బద్దలవు తోంది. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా వ్యవస్థలను మేనేజ్ చేస్తూ బెయిల్ పై తిరుగుతున్న అంతర్జాతీయ గజదొంగ జగన్ కు సుప్రీంకోర్టు షాకిచ్చింది.జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ అసాధారణ జాప్యాన్ని సవాల్ చేస్తూ ఎంపి రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టీల తో సుప్రీం ధర్మాసనం జగన్ కేసులో విచారణ ఎందుకు అలస్యం అవుతోందని సీబీఐని ప్రశ్నించింది. విచారణ ఆలస్యానికి గల కారణాలు చెప్పాలంటూ దర్యాప్తు సంస్థకు నోటీసులు జారీ చేసింది. రఘురామకృష్ణరాజు వేసిన పెటిషన్ ను ఎందుకు విచారించకూడదో చెప్పాలని జగన్ సహా కేసులోని ప్రతివాదులందరికీ నోటీసులు జారీచేసింది.



## జగన్‌పై నమోదైన అక్రమాస్తుల కేసులు, ఇప్పటి వరకు బయల్పడిన దోపిడీ వివరాలు

C.C. No. 9 of 2012 ; in C.C. No.10 of 2012; in C.C. No.14 of 2012 ; in C.C. No.12 of 2013 ; in C.C. No.24 of 2013 ; in C.C.No.25 of 2013 ; in C.C. No.26 of 2013 ; in C.C. No.27 of 2013 ; in C.C. No.28 of 2013 and in C.C. No.26 of 2014; C.C.No.33 of 2018. S.C No.2 of 2018 ; S.C.No.1 of 2018, S.C.No.2 of 2017, S.C.No.2 of 2016, S.C.No 106 of 2015, S.C.No.1 of 2016, C.C.No.377 of 2014, S.C.No.92 of 2016.

(ఇన్ని కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్‌రెడ్డి 2013లో షరతులతో కూడిన బెయిల్ తెచ్చుకుని బయటే ఉన్నారు.)

Bail vide Crl.M.P. No.1388 of 2013, on furnishing two sureties of Rs.2,00,000/-

అవినీతి డబ్బు వెదజల్లి, వ్యవస్థల్ని మేనేజ్ చేసి పదేళ్ల నుంచి బెయిల్‌పై ఉంటూ రాష్ట్ర సహజ వనరుల్ని, పన్నులు, ఛార్జీల బాదుడుతో వచ్చిన నిధుల్ని దోచుకుంటున్నాడు.

| | | |
|---|---|---|
| 2004-2009 మధ్య జగన్ రెడ్డి కుటుంబ దోపిడీ | : | రూ.1,03,000 కోట్లు |
| సీబీఐ గుర్తించిన అక్రమ ఆస్తుల విలువ | : | రూ. 43,000 కోట్లు |
| సీబీఐ గుర్తించకుండా వదిలేసిన అక్రమాస్తుల విలువ | : | రూ. 60,000 కోట్లు |
| 2019-23 మధ్య సీఎంగా దోచుకున్న అక్రమ సంపాదన | : | రూ.2,55,500 కోట్లు |
| మొత్తం | : | రూ.3,58,500 కోట్లు |

### గజదొంగ జగన్‌పై కేసుల వివరాలు

సిబిఐ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.43వేల కోట్లు

| | |
|---|---|
| కేసులు నమోదైంది | : 2012 |
| షరతులతో బెయిలిచ్చింది | : 2013 |
| మొత్తం కేసులు | : 38 |
| చార్జిషీట్లు | : 11 |
| సిబిఐ కేసులు | : 10 |
| ఈడి కేసులు | : 7 |
| ఇతర కేసులు | : 21 |
| డిశ్చార్జి పిటిషన్లు | : 158 |
| ఇప్పటి వరకు వాయిదాలు | : 3041 |



ఏఐజీ ఆసుపత్రి నుంచి

**చంద్రబాబు డిశ్చార్జి**

3



కరువు విలయతాండవం చేస్తుంటే

**ప్రజా ప్రతినిధులకు పట్టదా: అచ్చెన్నాయుడు**

3



**రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు**

జగన్ ప్రభుత్వంపై టీడీపీ నేతలు బొండా, ఆనంద్ బాబు, వర్ల రామయ్య అగ్రహం

4



**కృష్ణా జలాలపై జగన్ ఎందుకు నోరెత్తడం లేదు?**

నిలదీసిన టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

6

## సైకో జగన్ జమానాలో మరో దళిత బిడ్డకు ఘోర అవమానం

### లోకేష్ ఆవేదన

అమరావతి: సైకో జగన్ జమానాలో మరో దళిత బిడ్డకు ఘోర అవమానం జరిగిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అవేదన వ్యక్తం చేశారు. స్వయంగా ఎస్సీ కమిషన్ చైర్మనే బాధితుడైతే దళితులకు రక్షణ ఎక్కడని ప్రశ్నించారు. రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల సైకో పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు.

- మిగతా 3లో..



## ఎన్నికల బాండ్లపై 'సుప్రీం' సూటి ప్రశ్నలు

- క్విడ్ ప్రో కు అవకాశం
- అధికారంలో ఉన్న పార్టీలకే అధికంగా నిధులు
- డొనేషన్లపై లేని పరిమితి
- దాతల పేర్లు రహస్యంగా ఉంచడం పారదర్శకతకు పాతర

5



చైతన్యరథం

# సైకోకి సుప్రీంకోర్టు షాక్!

**జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యమెందుకు? ◆ సీఎం జగన్ తో పాటు సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు**

**విచారణ ముందుకు సాగకుండా వందలాది డిశ్చార్జి పిటిషన్లు ◆ కేసుల దర్యాప్తులో అసాధారణ జాప్యంపై రఘురామ పిటిషన్**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

తనకున్న దోపిడీ జబ్బు ఎదుటివారికి ఉన్నట్లుగా భ్రమించే విచిత్రమైన మానసికరోగంతో బాధపడుతూ రాజకీయ ప్రత్యర్థులను తప్పుడు కేసులతో వేధిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాపాలపుట్ట బద్దలవుతోంది. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా వ్యవస్థలను మేనేజ్ చేస్తూ బెయిల్ పై తిరుగుతున్న అంతర్జాతీయ గజదొంగ జగన్ కు సుప్రీంకోర్టు షాకిచ్చింది. జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ అసాధారణ జాప్యాన్ని సవాల్ చేస్తూ ఎంపి రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు స్పందించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో సుప్రీం ధర్మాసనం జగన్ కేసులో విచారణ ఎందుకు ఆలస్యం అవుతోందని సీబీఐని ప్రశ్నించింది. విచారణ ఆలస్యానికి గల కారణాలు చెప్పాలంటూ దర్యాప్తు సంస్థకు నోటీసులు జారీ చేసింది. రఘురామ కృష్ణరాజు వేసిన పిటిషన్‌ను ఎందుకు విచారించ కూడదో చెప్పాలని ఆదేశించింది. జగన్ సహా కేసులోని ప్రతివాదులందరికీ నోటీసులు జారీచేస్తూ. తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని లక్షకోట్లు, తాను అధికారంలోకి వచ్చాక జలగలా ప్రజలరక్తాన్ని తాగి మరో రెండున్నర లక్షలకోట్లు వెరసి ఇప్పటివరకు మూడున్నర లక్షలకోట్లు దోచుకున్న అవినీతి చక్రవర్తి జగన్ కు సమీపంలో షాక్ ట్రీట్ మెంట్ తప్పదని సంకేతాలు వెలువడుతున్నాయి.

అక్రమాస్తుల కేసులో సీఎం జగన్ కు సుప్రీం కోర్టు షాకిచ్చింది. వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ దర్యాప్తు ఆలస్యంపై ఇవాళ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సీఎం వైఎస్ జగన్ తో పాటు దర్యాప్తు సంస్థ సీబీఐకి కూడా సుప్రీంకోర్టు నోటీసులు పంపింది. జగన్ అక్రమాస్తుల కేసు దర్యాప్తులో అసాధారణ జాప్యాన్ని సవాల్ చేస్తూ వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఈ నోటీసులు పంపింది. ఏపీలో సీఎంగా ఉన్న వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసు దర్యాప్తు నానాటికీ ఆలస్యమవుతోందని, తెలంగాణ హైకోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు విచారణ ముందుకు సాగకుండా జగన్‌తో పాటు ఇతర నిందితులు వందల కొద్దీ డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని వైసీపీ ఎంపీ రఘురామ తన పిటిషన్‌లో ఆరోపించారు. అలాగే ఈ కేసును విచారిస్తున్న హైదరాబాద్ సీబీఐ కోర్టు ఇప్పటికే 3041సార్లు వాయిదా వేసిందని కూడా పేర్కొన్నారు. కేసు విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోర్టులో పిటిషన్ లో కోరారు. ఈ పిటిషన్ ను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ధర్మాసనం గురువారం విచారించింది. ఈ పిటిషన్ పై స్పందించిన సుప్రీంకోర్టు జగన్ కేసుల్లో విచారణ ఎందుకుఆలస్యం అవుతుందో చెప్పాలని అడిగింది. అలాగే జగన్ కేసుల్ని తెలంగాణ నుంచి వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ రఘురామ చేసిన విజ్ఞప్తిపై స్పందించిన సుప్రీంకోర్టు.. రఘురామ బదిలీ పిటిషన్‌ను ఎందుకు విచారించకూడదో చెప్పాలని కోరుతూ వైఎస్ జగన్‌తో పాటు సీబీఐకి నోటీసులు పంపింది. జగన్ పై కేసుల విచారణలో జాప్యానికి గల కారణాలు వెల్లడించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. అలాగే ఈకేసులో ఇతర 12మంది ప్రతివాదులకూ నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు..తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి నెలకు వాయిదా వేసింది.

### జగన్‌పై కేసుల వివరాలివీ!

తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షకోట్లకు పైగా దోచుకున్న జగన్‌పై సిబిఐ 10, ఈడి 7 కేసులతోపాటు మరో 21 కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి జగన్ సూట్‌కేసు కంపెనీలు ఏర్పాటుచేసి ఏవిధంగా ప్రజాధనాన్ని కొల్లగొట్టారో వివరిస్తూ...11 చార్జిషీట్లు కూడా దాఖలయ్యాయి. ఈ కేసులకు సంబంధించి 2013నుంచి జగన్ షరతులతో కూడిన బెయిల్‌పై బయటతిరుగుతున్నారు. వ్యవస్థలను మేనేజ్ చేసి 43వేల కోట్ల దోపిడీ కేసులో తప్పించుకు

### గజదొంగ జగన్‌పై కేసుల వివరాలు

| | |
|---|---|
| సిబిఐ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.43వేల కోట్లు | |
| కేసులు నమోదైంది | :2012 |
| షరతులతో బెయిలిచ్చింది | :2013 |
| మొత్తం కేసులు | :38 |
| చార్జిషీట్లు | :11 |
| సిబిఐ కేసులు | :10 |
| ఈడి కేసులు | :7 |
| ఇతర కేసులు | :21 |
| డిశ్చార్జి పిటిషన్లు | :158 |
| ఇప్పటి వరకు వాయిదాలు | :3041 |

తిరుగుతున్న జగన్... ఒక్కఛాన్స్ పేరుతో ప్రజలను నమ్మించి 2019లో అధికారపగ్గాలు కైవసం చేసుకున్నారు. ప్రజలు ఒక గజదొంగ చేతికి రాష్ట్రఖజానా తాళాలు ఇవ్వడంతో గత నాలుగేళ్లుగా విచ్చలవిడి దోపిడీకి తెగబడ్డారు. 2004-09 మధ్య 1.03లక్షల కోట్లు దోచుకున్ జగన్... గత నాలుగున్నరేళ్ల పాలనలో మరో 2.55లక్షల కోట్లు దిగమింగారు. మొత్తంగా ఇప్పటివరకు రూ.3,58,500 కోట్లు దోచుకుని అంతర్జాతీయస్థాయి అవినీతి చక్రవర్తిగా పేరొందాడు.

### జగన్‌పై సిబిఐ వేసిన ఛార్జిషీట్లు

బహిరంగంగా 16 కంపెనీలకు, రహస్యంగా 50 సూట్ కేసు కంపెనీలకు అధిపతిగా ఉన్న జగన్‌పై తెలంగాణా సిబిఐ కోర్టులో 11ఛార్జిషీట్లు దాఖలయ్యాయి.

1). మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో హెటిరో, అరబిందో కంపెనీలకు 250 ఎకరాల భూములు కేటాయించగా, క్విడ్ ప్రోకో ద్వారా ఆ కంపెనీలు సాక్షిలో రూ.29.50కోట్లు పెట్టుబడి పెట్టాయి. దీనిపై 31-3-2012లో చార్జిషీటు దాఖలైంది.
2). పోలెపల్లి సెజ్ లో మరో 60ఎకరాలను హెటిరో, అరబిందో కంపెనీలకు దారిమళ్లించారు. ఇందుకు గాను మరో 66.30 కోట్లు జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారు. దీనిపై 23-4-2012న 2వ చార్జిషీటు దాఖలైంది.
3). గ్రీన్ బెల్ట్ ఏరియా తగ్గించి రాంకీ సంస్థకు లబ్ధికలిగించినందుకు గాను, ఆ సంస్థ జగన్ కంపెనీల్లో 9.9 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. దీనిపై 7-5-2012న 3వ చార్జిషీటు దాఖలైంది.
4). గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో అత్యంత విలువైన తీరప్రాంత భూములను వ్యాన్ పిక్‌కు కట్టబెట్టినందుకు గానీ, ఆ సంస్థలో డైరక్టర్లుగా ఉన్న నిమ్మగడ్డ ప్రసాద్, మరికొందరు జగన్ కంపెనీల్లో 854.40 కోట్లు పెట్టుబడిగా పెట్టారు.దీనిపై 13-8-2012న 4వ చార్జిషీటు దాఖలైంది.
5). కడపలో దాల్మియా సిమెంట్స్‌కు 1005 ఎకరాలు కట్టబెట్టారు. ఇందుకుగాను ఆ సంస్థ ప్రతినిధులు జగన్ కంపెనీల్లో 205కోట్లు పెట్టుబడిగా పెట్టారు. దీనిపై 8-4-2013న 5వ చార్జిషీటు దాఖలైంది.
6). నిబంధనలకు విరుద్ధంగా ఇండియా సిమెంట్స్ కు భూములు ధారాదత్తం చేసినందుకు గాను ఆ సంస్థ ప్రతినిధులు జగన్ కంపెనీలో 140కోట్లు పెట్టుబడిగా పెట్టారు. దీనిపై 10-9-2013న 6వ చార్జిషీటు దాఖలైంది.
7). కడపజిల్లాలో తమ సొంత సంస్థ భారతీ సిమెంట్ కు నిబంధనలకు విరుద్ధంగా 2037ఎకరాల సున్నపురాయి గనులను కేటాయించుకున్నారు. దీనిపై 10-9-2013న 7వ చార్జిషీటు దాఖలైంది.
8). పెన్నా సిమెంట్స్‌కు అయాచిత లబ్ధి కలిగించినందుకుగాను ఆసంస్థ జగన్‌కంపెనీల్లో రూ.68 కోట్లు పెట్టుబడిగా పెట్టింది.దీనిపై 10-9-2013న 8వ చార్జిషీటు దాఖలైంది.
9). ఇందుటెక్‌కు 250ఎకరాల భూములను కట్టబెట్టినందుకుగాను అ సంస్థ జగన్ కంపెనీల్లో 15కోట్లు పెట్టుబడిగా పెట్టింది.దీనిపై 17-9-2013న 9వ చార్జిషీటు దాఖలైంది.
10).అనంతపురం జిల్లాలో లేపాక్షి నాలెడ్జి హబ్ పేరుతో ఇందూ గ్రూప్‌కు 8844 ఎకరాలు కేటాయించారు. ఆ సంస్థ ప్రతినిధులు జగన్ కంపెనీల్లో 70 కోట్లు పెట్టుబడిగా పెట్టారు. దీనిపై 17-9-2013న 10వ చార్జిషీటు దాఖలైంది.
11). హౌసింగ్ పథకంలో ఇందు గ్రూప్‌కు అయాచిత లబ్ధి కలిగించినందుకుగాను జగన్ కంపెనీలకు మరో 70కోట్లు పెట్టుబడులుగా వెళ్లాయి.ఇందుకుగాను 11వ చార్జిషీటు 17-9-2013న దాఖలైంది.

### వ్యవస్థలను మేనేజ్ చేసి పదేళ్లుగా బెయిల్ పైనే!

జగన్‌రెడ్డి పదేళ్ల నుండి బెయిల్‌పై ఎలా ఉండగలిగారు కోర్టు వాయిదాలకు కూడా హాజరవ్వకుండా ఎలా



మినహాయింపు పొందుతున్నారు? లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత, శశికళ, డి.రాజా, కనిమొళి, సత్యం రామలింగరాజుపై మోపబడిన కుంభకోణాలతో పోల్చితే జగన్‌రెడ్డి కుంభకోణాల విలువ వెయ్యి రెట్లు ఎక్కువ.

జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, బంగారప్ప, శిబుసోరెన్, ఓంప్రకాశ్ చౌతాల, మధుకోడా సీఎంలుగా ఉన్నప్పటికీ వారికి లేని మినహాయింపులు జగన్‌రెడ్డి ఎలా పొందగలుగుతున్నారు? లూటీ సొమ్ముతో, అధికార బలంతో, క్రిమినల్ చర్యలతో వ్యవస్థల్ని మేనేజ్ చేయడం కారణం కాదా? తాను వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ, దాన్ని కప్పిపెట్టుకోవడానికి తన దుష్ట లక్షణాలను టీడీపీకి అంటగట్టి చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారంటూ అబద్ధపు ప్రచారం చేస్తూ తన దుష్ట లక్షణాలను ఎదుటి వారికి అంటగట్టడం జగన్‌రెడ్డి నైజంగా వుంది.

### దేశంలోనే అత్యంత ధనిక సిఎం సైకో జగన్!

అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడిఆర్) రిపోర్టు ప్రకారం రూ.510కోట్ల అధికారిక ఆస్తులతో జగన్ దేశంలోనే అత్యంత ధనిక సిఎంగా ఉన్నారు. దేశంలోని మిగిలిన 29 రాష్ట్రాల సిఎంల ఆస్తుల విలువ రూ.508.47 కోట్లు అయితే, ఒక్క జగన్ ఆస్తులే రూ.510కోట్లు. లెక్కల్లో చూపని ఆస్తులతో కలిపితే ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం జగన్ ఆస్తులు రూ.3,58,500 కోట్లు. 2004లో జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎం కాక ముందు జగన్ ఆస్తి కేవలం 1.73 కోట్లు మాత్రమే. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ సంపాదనతో లక్షలకోట్ల పోగేసిన జగన్ అవినీతి చరిత్ర ఒక అంతర్జాతీయ విశ్వవిద్యాలయం కేస్ స్టడీగా కూడా తీసుకుంది. జగన్, ఆయన కుటుంబసభ్యుల నికర ఆస్తుల విలువ 2021-22 లెక్కల ప్రకారం రూ.5,877కోట్లు. జగన్ అధికారంలోకి వచ్చాక భారతి సిమెంట్స్ రూ.768కోట్లు లాభాలను ఆర్జించింది. కరోనా మహమ్మారి వ్యాప్తిచెందిన తరుణంలో ప్రపంచంలోని అన్నిరంగాలు ఆర్థికమాంద్యంలోకి వెళ్లగా జగన్ రెడ్డి కంపెనీలు మాత్రం వేలకోట్ల లాభాలు ఆర్జించాయి. తండ్రి అధికారంలో ఉండగా క్విడ్ ప్రోకో-1కు పాల్పడిన జగన్, తాను అధికారంలోకి క్విడ్ ప్రోకో 2.0కు తెరలేపారు.

### అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి కుటుంబ లూటీ వివరాలు

| | | |
|---|---|---|
| ల్యాండ్ మాఫియా | : | రూ.40.000 కోట్లు |
| లిక్కర్ మాఫియా | : | రూ.41.000 కోట్లు |
| మైనింగ్ మాఫియా | : | రూ.35.000 కోట్లు |
| ఇసుక దోపిడి | : | రూ.40.000 కోట్లు |
| సిలికా, బీచ్ శాండ్ దోపిడీ | : | రూ.10.000 కోట్లు |
| భారతి సిమెంటు దోపిడీ | : | రూ.12.000 కోట్లు |
| సాగునీటి ప్రాజెక్టులలో కమీషన్లు | : | రూ. 2.500 కోట్లు |
| ఎర్రచందనం మాఫియా | : | రూ.25.000 కోట్లు |
| లేపాక్షి, కూకట్‌పల్లి భూ కుంభకోణం | : | రూ.15.000 కోట్లు |
| విద్యుత్ ఒప్పందాలు,కొనుగోళ్ల కమీషన్ | : | రూ.12.000 కోట్లు |
| పోర్టుల్లో అవినీతి | : | రూ. 4.000 కోట్లు |
| ప్రభుత్వ కొనుగోళ్లలో కమీషన్లు. (అంబులెన్స్‌లు, చెత్త వ్యాన్స్, బియ్యం వ్యాన్స్, మందుల కొనుగోళ్లు వగైరా) | : | రూ.10.000 కోట్లు |
| గంజాయి, డ్రగ్స్ వాటా | : | రూ.10.000 కోట్లు |
| అమూల్ కమీషన్ | : | రూ. 1.000 కోట్లు |
| 2019-23 మధ్య సీఎంగా దోచుకున్న అక్రమ సంపాదన | : | రూ.2,55,500 కోట్లు |
| 2004-09 మధ్య జగన్‌రెడ్డి కుటుంబ దోపిడీ | : | రూ.1,03,000 కోట్లు |
| మొత్తం | : | రూ.3,58,500 కోట్లు |

# రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు

## జగన్ ప్రభుత్వంపై టీడీపీ నేతలు బొండా, ఆనంద్ బాబు, వర్ల రామయ్య ఆగ్రహం

- పిచ్చి ముఖ్యమంత్రి.. పిచ్చిపాలనపై గవర్నర్ తక్షణమే కేంద్రానికి ఫిర్యాదు చేయాలి
- నిజంగా చంద్రబాబు తప్పుచేశాడనే ఆధారాలు ఉంటే జగన్ నాలుగేళ్లపాటు ఆగేవాడా
- జగన్ రెడ్డి ఇసుక దోపిడీని ఆధారాలతో సహా ప్రజలముందు పెట్టారన్న అక్కసుతోనే చంద్రబాబుపై ఇసుక కేసు
- నాలుగేళ్లలో టీడీపీ నేతలపై.. ఇటీవల చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులకు సంబంధించి ఒక్కదానిలో కూడా ఛార్జ్ షీట్ వేయలేదు





అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుపై జగన్ రెడ్డి ప్రభుత్వం వరుస కేసులు పెడుతుండటంపై టీడీపీ సీనియర్ నేతలు మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్షతోనే జగన్ రెడ్డి ఉన్మాదిలా మారి నిరాధార ఆరోపణలతో చంద్రబాబుపై అక్రమ కేసులు పెడుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు, వర్ల రామయ్య దుయ్యబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు.

### పిచ్చి ముఖ్యమంత్రిపై గవర్నర్ తక్షణమే కేంద్రానికి నివేదిక ఇవ్వాలి : బొండా

గతంలో దేశంలో అధ్వాన్నరాష్ట్రంగా బీహార్ పేరు చెప్పేవారు.. ఇప్పుడు ఆ స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ భర్తీ చేసింది. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఒక పిచ్చివాడు వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్ని.. ప్రతిపక్షాలను వేధిస్తున్న తీరుని గురించి పక్క రాష్ట్రాలు కథలుకథలుగా చెప్పుకుంటున్నాయి. నిజంగా ఇది ఏపీ ప్రజలకు సిగ్గుచేటని బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు.

ఒక పిచ్చివాడిని ముఖ్యమంత్రిని చేసినందుకు ఆంధ్రాప్రజలు సిగ్గుతో చచ్చిపోతున్నారు. డబ్బుపిచ్చి.. కక్షల పిచ్చి.. కేసుల పిచ్చి.. ఇలా ఈ పిచ్చోడి చేతిలో రాయి ఎవరిపై పడుతుందో తెలియని పరిస్థితి. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుపైనే ఈ పిచ్చి ప్రభుత్వం రోజుకో కేసు పెడుతోంది. చంద్రబాబు తప్పు చేసినట్టు నిరూపిస్తే అధికారులకు బహుమతులు ఇస్తానని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో ఆశపెట్టాడు. టీడీపీ ప్రభుత్వంలో విడుదలైన జీవోలు.. ఫైళ్లు అన్నీ అధికారులతో, రిటైర్డ్ అధికారులతో కూలంకషంగా వెతికించాడు. నాలుగున్నరేళ్లు అయినా చివరకు ఎక్కడా చంద్రబాబు తప్పు చేసినట్టు నిరూపించగలిగే ఒక్క ఆధారం కూడా ఈ ముఖ్యమంత్రికి దొరకలేదు. చివరకు ఎలాగైనా చంద్రబాబుని జైలుకు పంపాలనే దురుద్దేశంతో తప్పుడు కేసులు పెడుతున్నాడు.

దేశవ్యాప్తంగా ఏపీ గొప్పగా అమలుచేసిన స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లో తప్పు జరిగిందని, చంద్రబాబు వేలకోట్ల అవినీతి చేశారని తప్పుడుకేసు పెట్టిన జగన్ రెడ్డి.. చంద్రబాబుని అన్యాయంగా 52 రోజుల పాటు జైల్లో నిర్బంధించాడు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ చట్టం చంద్రబాబుని 52 రోజులు జైల్లో పెట్టిన జగన్ రెడ్డి.. 50పైసల అవినీతిని కూడా నిరూపించలేక పోయాడు. న్యాయస్థానాల ముందు ఆధారాలు ఉంచ లేక చతికిలబడ్డాడు. ఇదే జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక నేరాలకు సంబంధించి గతంలో ఈడీ, సీబీఐలు దాదాపు 19 కేసులు నమోదు చేసి, రూ.43వేల కోట్లు జగన్ అస్తుల్ని జప్తు చేశాయి. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ చట్టం కింద నమోదైన కేసులంటే అవీ అని బొండా వివరించారు.

నిజంగా చంద్రబాబు తప్పుచేశారనే ఆధారాలు ఉంటే, నాలుగేళ్లపాటు వదిలేసేవాడా? టీడీపీ- జనసేన కూటమి.. వచ్చే ఎన్నికల్లో భారీ విజయం సాధించబోతోందని తెలిశాకే పిచ్చోడు ముందు జాగ్రత్తగా భవిష్యత్ లో తనపై పడే కేసులన్నింటినీ ఇప్పుడు వరుసగా చంద్రబాబుపై పెడుతున్నాడు. స్కిల్ డెవలప్ మెంట్ కేసు.. ఫైబర్ నెట్ కేసు.. ఇన్నర్ రింగ్ రోడ్ కేసు.. మద్యం కేసు.. ఇప్పుడు కొత్తగా ఇసుక కేసు. కక్ష సాధింపులే ధ్యేయంగా బతుకుతున్న జగన్ రెడ్డి..నిజంగా చంద్రబాబు తప్పుచేసుంటే నాలుగేళ్లపాటు అయనపై చర్యలు తీసుకోకుండా ఊరుకునేవాడా? ప్రజలు...ప్రజాసంఘాలు..మేధావులు.. రాజకీయ ప్రముఖులు అందరూ ఈ పిచ్చి ముఖ్యమంత్రి చేస్తున్న పిచ్చి పనులపై ఆలోచన చేయాలని బొండా కోరారు.

### సీబీఐ విచారణ కోరే దమ్ము, ధైర్యం జగన్‌కు ఉన్నాయా?

స్కిల్ డెవల్ మెంట్ కేసులో అవినీతి ఎక్కడుందో.. వేయని ఇన్నర్ రింగ్ రోడ్ లో అవినీతి ఎక్కడ జరిగిందో.. ఉచిత ఇసుక విధానంలో రూ.1000 కోట్ల అవినీతి ఎలా జరిగిందో ఈ ముఖ్యమంత్రి చెప్పాలి. ఇసుకను ప్రజలకు ఉచితంగా అందివ్వడమే జగన్ దృష్టిలో చంద్రబాబు చేసిన తప్పు. టీడీపీ ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరకు ప్రజలకు అందుబాటులో ఉంచడమే చంద్రబాబు చేసిన నేరం. మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పు చేశాడని ఆరోపిస్తున్న ముఖ్యమంత్రికి.. ప్రభుత్వానికి రాష్ట్రంలో ఏరులై పారుతున్న కల్తీ మద్యం .. వైసీపీ నేతల మద్యం వ్యాపారం కనిపించడంలేదా? జగన్ రెడ్డి తన జే బ్రాండ్ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తూ కేవలం మద్యం ద్వారానే నాలుగేళ్లలో రూ.24 వేలకోట్లు కొట్టేశాడు. నిజంగా ఎక్కడా ఎలాంటి అవినీతి జరక్కపోతే.. జగన్ తక్షణమే రాష్ట్రంలో జరుగుతున్న మద్యం అమ్మకాలపై సీబీఐ విచారణ జరిపించాలి. అలానే ఇసుక దోపిడీపై.. ఇతర ఖనిజ సంపద దోపిడీ...భూ దోపిడీపై కూడా జగన్ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి సీబీఐ విచారణ కోరాలి. టీడీపీ అధినేత చంద్రబాబుపై ఇంకా 10 కేసులు పెడతామని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అంటున్నాడు. జగన్ ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. మా వెంట్రుక కూడా పీకలేడని సవాల్ చేస్తున్నాం. పిచ్చి ముఖ్యమంత్రి పిచ్చి చేష్టల్ని ఖాతరు చేయబోం. జగన్ పిచ్చిచేష్టలు... పిచ్చిపాలనను రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను రాజ్యాంగబద్ధ ప్రతినిధి అయిన గవర్నర్ నిశితంగా గమనించాలి. జగన్ మానసికస్థితిపై గవర్నర్ తక్షణమే కేంద్రానికి నివేదిక అందించి రాష్ట్రాన్ని కాపాడాలని బొండా విజ్ఞప్తి చేశారు.

### అధికారం కోల్పోతే జగన్ జైలుకే: నక్కా ఆనంద్ బాబు

చంద్రబాబుపై రోజుకో కేసు పెట్టాలని ఈ ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నట్టు ఉన్నాడు. ఏ అధికారం లేనప్పుడు తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని రూ.43వేల కోట్లు కొట్టేశాడని సీబీఐ, ఈడీలు తేల్చాయి. తనపై ఉన్న అవినీతి కేసుల్లోనే జగన్ 16 నెలలు జైల్లో ఉండి వచ్చాడు. బెయిల్ పై బయటకు వచ్చి పదేళ్లు దాటినా జగన్ అవినీతి కేసుల విచారణలో ఎలాంటి పురోగతి లేదు. విచారణకు సహకరించకుండా ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకొని న్యాయస్థానాలకు గైర్హాజరవుతూ.. కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటున్నాడని నక్కా ఆనంద బాబు అన్నారు.

జగన్ రాజకీయ కక్షసాధింపులకు నిదర్శనం జగన్ అధికారం కోల్పోయిన మరుక్షణం జైలుకు వెళ్లడం ఖాయం. తండ్రి అధికారంతో కొట్టేసిన లక్షకోట్లకు తోడు..ఈ నాలుగేళ్లలో తన అధికారంతో రూ.2లక్షల కోట్లు కాజేశాడు. జగన్ దోపిడీ.. అవినీతిని ప్రశ్నిస్తూ... ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారన్న అక్కసుతోనే అన్యాయంగా చంద్రబాబుని జైలుకు పంపారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అన్యాయంగా చంద్రబాబుని జైలుకు పంపిన జగన్ రెడ్డి..టీడీపీ అధినేత జైల్లో ఉండగానే అయనపై మరికొన్ని కేసులు పెట్టించాడు. దీన్ని బట్టి జగన్ కక్షసాధింపులు ఏ స్థాయికి చేరాయో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆనంద బాబు అన్నారు.

జగన్‌రెడ్డి ఇసుకదోపిడీని ఆధారాలతో ప్రజలముందు పెట్టారన్న అక్కసుతోనే చంద్రబాబుపై ఇసుక కేసు

ఇసుకాసురుడు జగన్‌రెడ్డి ఇసుక దోపిడీని.. నాలుగేళ్లలో రూ.40వేల కోట్లు కొట్టేసిన వైనాన్ని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గతంలోనే పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియా సాక్షిగా ఆధారాలతో సహా ప్రజలకు వివరించారు. అది మొదలు జగన్ రెడ్డి.. చంద్రబాబు, తెలుగుదేశం పార్టీలే లక్ష్యంగా విషం చిమ్మడం ప్రారంభించాడు. తన చేతిలోని వ్యవస్థలను ఉపయోగించి రోజుకో కొత్త కేసును చంద్రబాబుపై పెట్టిస్తున్నాడు. జగన్ ఇసుకాసురుడు అనడానికి టీడీపీ వద్ద ఆధారాలున్నాయి. రాష్ట్రవ్యాప్తం గా 67 నియోజకవర్గాల్లోని 167 ఇసుకరీచ్ లను పరిశీలించిన టీడీపీ బృందం.. స్థానికంగా ఎక్కడికక్కడ జరిగే ఇసుక దోపిడీని గుర్తించి స్థానిక అధికారులకు ఫిర్యాదులు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక సత్యాగ్రహాలు చేశాం. వేరుగా ఏపీఎండీసీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి వెళ్తే అనాడు కనిపించకుండా దాక్కున్న ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డి... తరువాతి రోజున మంత్రి పెద్దిరెడ్డితో కలిసి మీడియా ముందుకొచ్చి టీడీపీ ప్రభుత్వంలోనే ఇసుక రీచ్‌లలో అక్రమాలు జరిగాయని ఏదేదో మాట్లాడాడు. ఎలాంటి పాలసీ లేకుండా రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు.. అమ్మకాలపై ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డిగానీ.. మంత్రి పెద్దిరెడ్డిగానీ సమాధానం చెప్పరు. ఇసుకదోపిడీతో రూ.40 వేల కోట్లు కొట్టేసిన జగన్ దోపిడీపై నోరెత్తరని ఆనంద బాబు విమర్శించారు.

### జగన్‌రెడ్డి ఇసుక కుంభకోణంలో ప్రధాన ముద్దాయిగా వెంకటరెడ్డి జైలుకు వెళ్లడం ఖాయం

చంద్రబాబు ఎన్నికలవరకు జైల్లోనే ఉంటాడంటున్న ఈ మంత్రులు..ప్రభుత్వాన్ని ఏమనాలి? చంద్రబాబుపై తప్పుడు కేసులు పెడుతూ.. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రే మాకు కొత్త దారి చూపించారు. భవిష్యత్ లో టీడీపీ అధికారంలోకి రాగానే నేడు తప్పుడు కేసులు పెట్టేవారంతా మూల్యం చెల్లించుకుంటారు. జగన్ రెడ్డి ఇసుక కుంభకోణంలో వెంకటరెడ్డి ప్రధాన ముద్దాయిగా జైలుకెళ్లడం ఖాయం. కుట్రలు, కుతంత్రాలతో చంద్రబాబుని జైల్లో పెట్టి ఆనందించాలనుకునే వారిని ప్రజలు పిచ్చికుక్కల్ని తరిమినట్టు తరమడం ఖాయమని ఆనంద్ బాబు హెచ్చరించారు.

### ఏ కేసులో అయినా ఈ ప్రభుత్వం ఛార్జ్ షీట్ వేసిందా: వర్ల రామయ్య

వైసీపీ ప్రభుత్వానికి పిచ్చెక్కితే, కొందరు ప్రభుత్వాధికారులకు మతి భ్రమించింది. సీఐడీ పూర్తిగా జగన్ ప్రభుత్వానికి దాసోహం చేస్తూ గతి తప్పి వ్యవహరిస్తోంది. చంద్రబాబుపై.. గతంలో మంత్రులుగా పనిచేసిన టీడీపీ నేతలపై పెడుతున్న తప్పుడు కేసులు చూస్తే ఈ ప్రభుత్వం తెలుగుదేశంపై రాజకీయకుట్రలకు పాల్పడుతోందనేది రూఢీ అవుతోంది. ఎన్నికల నాటికి టీడీపీని.. ఆ పార్టీ నేతల్ని కకావికలం చేయాలన్న జగన్ రాజకీయ కుట్రలో భాగమే ప్రభుత్వం సాగిస్తున్న తప్పుడు కేసుల పరంపర. నాలుగేళ్లలో అన్యాయంగా అరెస్ట్ చేసిన టీడీపీ నేతల్లో ఏ ఒక్కరిపైన అయినా ఛార్జ్ షీట్ వేశారా అని వర్ల రామయ్య ప్రశ్నించారు.

### రాజకీయంగా కక్ష తీర్చుకోవడానికే ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోంది..

గతంలో అచ్చెన్నాయుడిని అన్యాయంగా 74 రోజులు జైల్లో పెట్టారు. ఆ కేసుని.. దాన్ని దర్యాప్తు చేసిన అధికారుల్ని వదిలే ప్రసక్తే లేదు. కొల్లు రవీంద్రను 54 రోజులు రిమాండ్ లో ఉంచారు.. దానిపై ఎందుకు ఛార్జ్ షీట్ వేయలేదో ప్రభుత్వం చెప్పాలి. దేవినేని ఉమామహేశ్వరరావు.. ధూళిపాళ్ల నరేంద్రలను రిమాండ్‌లో ఉంచి అన్యాయంగా జైల్లో పెట్టినవారు.. వారిపై పెట్టిన కేసులకు సంబంధించి ఛార్జ్ షీట్లు ఎందుకు వేయలేదు? కేవలం కక్ష తీర్చుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నేతలపై పెట్టిన.. పెడుతున్న తప్పుడు కేసుల్ని బట్టే అర్థమవుతోంది. రఘురామిరెడ్డి చెప్పడం.. కల్లం అజయ్ రెడ్డి ఓకే అనడం.. సజ్జల సై అనడం.. జగన్ ప్రొసీడ్ అనడం ఇదీ టీడీపీ నేతలపై, చంద్రబాబుపై పెడుతున్న తప్పుడు కేసుల్లో సీఐడీ, పోలీస్ శాఖ అనుసరిస్తున్న పద్ధతి అని వర్ల రామయ్య విమర్శించారు.

### న్యాయస్థానాలు సమాధానం చెబుతాయా... ప్రధానమంత్రి చెబుతారా?

తప్పులు... అవినీతి..దోపిడీ మీరు చేస్తూ.. తప్పుడు కేసులు టీడీపీపై పెడతారా? జగన్ రూ.43వేల కోట్లు అన్యాక్రాంతం చేశాడని కోర్టులే తేల్చాయి. తన అవినీతి కేసుల్లో ఇంతవరకు విచారణ ఎందుకు జరగడంలేదో ముఖ్యమంత్రి చెప్పాలి. పదేళ్ల క్రితం చార్జ్ షీట్లు నమోదైతే ఇంతవరకు జగన్ కేసుల విచారణ జరగకపోవడంపై న్యాయస్థానాలు ప్రజలకు ఏం సమాధానం చెబుతాయి? ముఖ్యమంత్రి అయితే కేసుల విచారణకు హాజరు కారా? ప్రధానమంత్రులే న్యాయస్థానాల ముందు హాజరైతే... ముఖ్యమంత్రి లెక్కా? కోడికత్తి కేసులో తప్పు చేయకుండానే దళితయువకుడు 5 ఏళ్లుగా జైల్లో మగ్గిపోతుంటే కనిపించడం లేదా? ముఖ్యమంత్రికి ఒక న్యాయం.. దిక్కులేనివాళ్లకు మరో న్యాయమా? జగన్మోహన్ రెడ్డి అవినీతి కేసుల విచారణ ఎందుకు నత్తనడక కంటే దారుణంగా సాగుతోందనే ప్రశ్నకు న్యాయస్థానాలు సమాధానం చెబుతాయా..కేంద్రప్రభుత్వం సమాధానం చెబుతుందా..లేక ప్రధానమంత్రి సమాధానం చెబుతారా? తండ్రి ముఖ్యమంత్రి కాక ముందు అతి సామాన్యుడిగా బతికిన జగన్మోహన్ రెడ్డి.. ఈ రోజు భారతదేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రిగా ఎలా నిలిచాడని ప్రజలు ఆలోచించరా? తప్పుడు కేసులు ఎన్నిపెట్టినా చంద్రబాబుపై ప్రజలకు ఉన్న ఆదరణ.. అభిమానం ఈ ప్రభుత్వ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. దొంగ కేసులు..తప్పుడు కేసులతో ప్రతిపక్షాలను లేకుండా చేయాలనుకునే చిల్లర రాజకీయాలకు జగన్ తక్షణమే స్వస్తిచెప్పాలని రామయ్య హితవు పలికారు.

# ఎన్నికల బాండ్లపై 'సుప్రీం' సూటి ప్రశ్నలు

అమరావతి, చైతన్యరథం: రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల బాండ్ల పథకంలో పారదర్శకత లోపించిందని, దీన్ని ఆర్థిక బిల్లుగా ఆమోదించడం రాజ్యాంగ విరుద్ధమంటూ వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీం కోర్టు విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. 2017 అక్టోబర్‌లో ఈ కేసు వేయగా గత నెల 31, ఈనెల 1,2 తేదీల్లో తుది విచారణ సాగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఎన్నికల బాండ్ల పారదర్శకతకపై కొన్ని సూటి ప్రశ్నలను సంధించింది. ఎన్నికల నిధుల వ్యవహారంలో పారదర్శకత అవసరమని, నల్ల ధనాన్ని నిరోధించడం ఎంత అవసరమో అంతకన్నా ఎక్కువగా అత్యంత పారదర్శకంగా ఎన్నికల నిధులను నిర్వహించడం ముఖ్యమని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. దాతలు ఇచ్చే ఎన్నికల నిధులపై పరిమితి కచ్చితంగా ఉండాలని, లేకుంటే అది అవినీతికి, క్విడ్ ప్రోకు దారితీసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పార్టీలకు నిధులిచ్చే దాతల పేర్లు తెలుసుకునే హక్కు ఓటర్‌కు కూడా ఉంది కదా అని ప్రశ్నించారు.



### కేసు నేపథ్యం

ఎన్నికల డొనేషన్లలో పారదర్శకతను పెంచాలనే లక్ష్యంతో 2017-18 బడ్జెట్ సెషన్‌లో నగదు డొనేషన్ల పరిమితిని 20 వేల నుండి 2 వేల రూపాయలకు తగ్గిస్తూ ఎన్నికల బాండ్ల పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీన్ని ఆర్థిక బిల్లుగా పేర్కొంటూ లోక్‌సభలో ఆమోదంపజేసి 2018లో మార్గదర్శకాలను విడుదల చేసింది. అయితే ఈ పథకంలో పారదర్శకత లోపించిందని, ఆర్థిక బిల్లుగా ఆమోదించడం రాజ్యాంగ విరుద్ధమంటూ పేర్కొంటూ ఎన్నికల సంస్కరణలపై పనిచేసే అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఏడిఆర్), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మార్క్సిస్టు) సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశాయి. ఎన్నికల బాండ్ల జారీపై స్టే విధించాలని కోరుతూ 2019, 2021లలో విచారణకు రాగా ఆ రెండు సందర్భాల్లో సుప్రీంకోర్టు నిరాకరించింది. మరలా గత నెల 31వ తేదీ నుండి ఈనెల రెండో తేదీ వరకు తుది విచారణ జరిగింది. ఈ కేసులో పౌర సమాజం నుండి వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అనేక సంస్థల తరపు అడ్వకేట్లు కూడా తమ వాదనలు వినిపించారు.

### గతంలో ఎన్నికల విరాళాల విధానం

ఎన్నికల బాండ్ల పథకం అమలుకు ముందు రాజకీయ పార్టీలకు వచ్చే విరాళాల్లో ఇరవై వేల లోపు మాత్రమే నగదు రూపంలో ఇవ్వాలి. ఇరవై వేల రూపాయలపైన ఎవరిచ్చినా ఆ వివరాలు ఆదాయ పన్ను శాఖకు, ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు తెలపాల్సి ఉంటుంది. అంతేకాక ఏ కార్పొరేట్ సంస్థ విరాళాలు ఇస్తుందో స్పష్టంగా వెల్లడించాల్సి ఉంటుంది. కార్పొరేట్ సంస్థలు ఇచ్చే విరాళాలపై కూడా పరిమితి ఉండేది. ఏదైనా కార్పొరేట్ సంస్థ విరాళం ఇవ్వదలుచుకుంటే గత మూడేళ్లలో వచ్చిన సగటు లాభంలో ఏడున్నర శాతానికి మించి విరాళాలు ఇవ్వకూడదు. అయితే ఈ విధానంలో 20వేల రూపాయల లోపు విరాళాలు ఇచ్చిన వివరాలను తెలపాల్సిన అసవరం లేదనేది సమస్యగా ఉండేది. ఎన్నికల బాండ్లకు ముందు వివిధ పార్టీలకు వచ్చిన విరాళాల్లో 70 శాతంపైగా 20 వేల రూపాయల లోపు విరాళాలే ఉన్నాయి. దీంతో ఇందులో పారదర్శకత లోపించిందని కేంద్ర ప్రభుత్వం భావించింది. లాభాల్లో ఏడున్నర శాతానికి మించి విరాళాలు ఇవ్వకూడదనే నిబంధన కారణంగా డొల్ల కంపెనీలను సృష్టించి నలధనాన్ని ఎన్నికల నిధులుగా మార్చుతున్నారని కూడా కేంద్ర ప్రభుత్వం భావించి కొత్తగా ఎన్నికల బాండ్ల పథకాన్ని తీసుకువచ్చింది.

### ఎన్నికల బాండ్ల పథకంలో లోపించిన పారదర్శకత

కాగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ఎన్నికల బాండ్ల పథకంలోనూ పారదర్శకత లోపించింది. ఈ విషయాన్ని సుప్రీంకోర్ట్ కూడా ఎత్తిచూపింది. ఎన్నికల బాండ్లను ఎస్‌బిఐ ద్వారా కొనుగోలు చేసి వాటిని రాజకీయ పార్టీలకు అందజేస్తారు. రాజకీయ పార్టీలకు ఎవరు విరాళాలు ఇచ్చారు అనే విషయాన్ని ఇక్కడ తెలపాల్సిన అవసరం లేదు. అంతేకాక ఇచ్చే విరాళాలపైన కూడా పరిమితి లేదు. ఒక్కో కార్పొరేట్ సంస్థ ఎంత విరాళాన్నయినా ఇవ్వొచ్చు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్ట్ ప్రశ్నించింది. ఎన్నికల నిధుల వ్యవహారం పారదర్శకంగా ఉండాలంటే ఇస్తున్న విరాళాలపై పరిమితి విధించాలని అడిగింది. లేకుంటే కార్పొరేట్ సంస్థలు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చి ప్రతిగా లబ్ధిపొందుతారని, ఇది క్విడ్ ప్రోకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇచ్చే విరాళాలు కూడా అధికారికంగా బ్యాంకింగ్ ఛానల్స్ ద్వారా ఇవ్వాలని, ఎవరిచ్చారు, ఎంత ఇచ్చారు అనే వివరాలు ఎన్నిలక సంఘం దగ్గర కచ్చితంగా ఉండాలి కదా అని పేర్కొంది. ఇదే వివరాలు ఓటు వేసే పౌరులకు కూడా తెలియాల్సిన అవసరం ఉంది కదా అని ప్రశ్నించింది. కార్పొరేట్ సంస్థలు ఇచ్చే విరాళాలపై పరిమితి విధిస్తే డొల్ల కంపెనీలను సృష్టిస్తారని సొలిసిటర్ జనరల్ వాదించగా డొల్ల కంపెనీలను నియంత్రించే మార్గాలు కూడా ఉన్నాయి కదా అని పేర్కొంది. పాత పద్ధతిలో నగదు విరాళాలను ప్రోత్సహించాలని తాము అనుకోవడం లేదని, అయితే విరాళాలపై పరిమితి విధించకుంటే పారదర్శకతకు అర్థమే ఉండదని పేర్కొంది. నల్లధనాన్ని నియంత్రిచడం ఎంత అవసరమో అంతకుమించి ఎన్నికల విరాళాల వ్యవహారంలో పారదర్శకతను పాటించడం ముఖ్యమని తెలిపింది.

### అధికారంలో ఉన్న పార్టీలకే అధికంగా నిధులు

కాగా ఎన్నికల బాండ్ల విధానం అమల్లోకి వచ్చిన నాటి నుండి అధికారంలో ఉన్న పార్టీలకే ఎక్కువగా నిధులు అందాయి. ఇదే విషయాన్ని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కూడా ఎత్తి చూపారు. నగదు విరాళాలను పూర్తిగా రద్దు చేసినా ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాలు ఇవ్వడంలో పరిమితి విధించకుంటే ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని అన్నారు. దాతల పేర్లు ప్రతి పౌరుడుకి తెలుసుకునే హక్కు ఉందని, సమాచార హక్కు చట్టం ద్వారా అతి సంక్రమిస్తుందని వాదించారు. 2018లో ఎన్నికల బాండ్లు అమల్లోకి రాగా ఈ ఐదేళ్లలో వివిధ పార్టీలకు వచ్చిన విరాళాలను చూస్తే అప్పటి నుండి కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బిజెపికే అత్యధికంగా ఐదు వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు అందాయి. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి కేవలం 964 కోట్ల రూపాయలు మాత్రమే లభించాయి. అన్ని పార్టీలకు కలిపి 9,190 కోట్ల రూపాయలు వచ్చాయి. ఇక ప్రాంతీయ పార్టీల విషయంలోనూ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకే అధికంగా ఎన్నికల బాండ్లు అందాయి. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి 767 కోట్ల రూపాయలు వచ్చాయి. ఇక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 2018-19 నుండి ఇప్పటి వరకు 330 కోట్ల రూపాయలు రాగా ప్రతిపక్ష టీడీపీకి 112 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. 2018 నుండి తెలంగాణలో అధికారంలో ఉన్న భారతీయ రాష్ట్ర సమితికి ఇప్పటి వరకు 383 కోట్ల రూపాయల లభించాయి. గతంలో రాజకీయ పార్టీలకు ఎన్నడూ రానంతగా ఎన్నికల బాండ్ల ద్వారా నిధులు అందాయని, అందులోనూ అధికారంలో ఉన్న పార్టీలకే అధికంగా నిధులు అందాయని, ఈ గణాంకాలే ఎన్నికల బాండ్ల పథకంలో ఉన్న డొల్ల తనాన్ని తెలుపుతున్నాయని ప్రశాంత్ భూషణ్ పేర్కొన్నారు. అయితే అందరి వాదనలు విన్న సుప్రీంకోర్ట్ తీర్పును రిజర్వ్ చేసింది. ఎన్నికల బాండ్లపై సుప్రీం కోర్ట్ ఎటువంటి తీర్పునిస్తుందా అని అందరిలోనూ ఉత్సుకత నెలకొంది.

## హైకోర్టులోనే తేల్చుకోండి

**- రుషికొండపై సుప్రీం**

న్యూఢిల్లీ: రుషికొండపై హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. రుషికొండపై అక్రమ నిర్మాణాలు, జగన్ క్యాంపు ఆఫీస్ ఏర్పాటుకు వ్యతిరేకంగా దాఖలైన పిటీషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. హైకోర్టులో రుషికొండ కేసు పెండింగ్‌లో ఉన్నందున అక్కడే పిల్ దాఖలు చేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పిటిషన్ రాజకీయ ప్రేరేపితంగా ఉందని పేర్కొంది. విజయవాడకు చెందిన పర్యావరణ వేత్త లింగమనేని శివరామ ప్రసాద్ ఈ పిల్ దాఖలు చేశారు.

# నాణ్యతా లోపం వల్లే..!

# కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్స్ సేఫ్టీ అథారిటీ సంచలన నివేదిక

- మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగడానికి కారణాలు వెల్లడి
- నిర్మాణంలో లోపాలవల్లనే డ్యామ్ కుంగిందని స్పష్టీకరణ
- అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లపైనా అనుమానాలు

న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవటానికి నిర్మాణంలో నాణ్యతా లోపమే కారణమని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నివేదిక ఇచ్చింది. ఈ నివేదికలో సంచలన విషయాలు వెల్లడించింది. బ్యారేజ్ ప్లానింగ్, డిజైన్ సరిగా లేదని తేల్చింది. ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ మెయింటెనెన్స్ వైఫల్యం వల్లే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయాయని తేల్చింది. బ్యారేజ్ పునాది కింద ఉన్న ఇసుక కొట్టుకుపోయిందని.. ఫౌండేషన్ మెటీరియల్ పటిష్టంగా లేదని తేల్చారు. బ్యారేజ్ లోడ్ వల్ల కాంక్రీట్ బ్రేక్ అయిందని తెలిపారు.

బ్యారేజీ వైఫల్యం వల్ల ఆర్థిక వ్యవస్థకు, ప్రజా జీవితానికి తీవ్ర ప్రమాదం ఉందని చెప్పారు. బ్యారేజ్ బ్లాక్‌లలో సమస్య వల్ల మొత్తం బ్యారేజ్ వినియోగానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ దశలో రిజర్వాయర్ నింపితే బ్యారేజ్ మరింత కుంగుతుందన్నారు. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మించారని.. ఈ రెండు ప్రాజెక్టులలోనూ ఇవే పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందన్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన అన్నారం, సుందిళ్లను తనిఖీ చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మొత్తం బ్యారేజ్‌ని పునాదుల నుంచి తొలగించి తిరిగి పూర్తిగా నిర్మించాలన్నారు. కమిటీ కోరిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని... 20 అంశాలు అడిగితే కేవలం 12 అంశాల వివరాలను మాత్రమే ఇచ్చిందని రిపోర్టులో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన డేటా అసంపూర్ణంగా ఉందని తెలిపారు.

అక్టోబర్ 22న మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోగా.. ఈ ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సిక్స్‌మెన్ కమిటీని నియమించింది. ఈ కమిటీ రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించింది. రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులతో కలిసి మేడిగడ్డను పరిశీలించింది. అనంతరం ఢిల్లీకి వెళ్లిన ఈ కమిటీ.. తాజాగా 43 పేజీలతో కూడిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొనడం తెలంగాణ ఎన్నికల వేళ హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తుండగా.. ప్రస్తుత నివేదిక ఆ హీట్‌ను మరింత పెంచనుంది. డిజైన్, నిర్వహణ లోపాల కారణంగా నాలుగేళ్లకే ఈ ప్రాజెక్టు ప్రశ్నార్థకంగా మారిందని ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు. రూ.1.20 లక్షల కోట్లతో కట్టిన ప్రాజెక్టులో చుక్క నీరు నిల్వ చేసే పరిస్థితి లేదని, ఈ ప్రాజెక్టు అవినీతిపై న్యాయవిచారణకు ఆదేశించాలని డిమాండ్ చేస్తున్నారు.



## కేసీఆర్ అవినీతి బట్టబయలు

**కేంద్రమంత్రి షెకావత్ విమర్శ**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన ఘటనపై కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజక్ట్‌లో కేసీఆర్ అవినీతి బట్టబయలయిందన్నారు. కేసీఆర్ ధనదాహం, అవినీతి, దురాశతో లక్షల మంది జీవితాలు ప్రమాదంలో పడ్డాయన్నారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయిందన్నారు. ఈ మేరకు కుంగిపోయిన మేడిగడ్డ ప్రాజెక్టు ఫోటోలు, వీడియోలు, డ్యాం సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికను షెకావత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## కృష్ణా జలాల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై..

# జగన్ ఎందుకు నోరెత్తడం లేదు?

## నిలదీసిన టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

- కేంద్ర ప్రభుత్వ, తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి కుట్రలపై జగన్ రెడ్డి స్పందించరేం?
- 2016లో తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా జలదీక్షలు చేసిన జగన్.. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉండి మౌనం వహించటం ఎవరి ప్రయోజనాల కోసం?
- రాష్ట్రాన్ని ఎడారి చేసే నీటి సమస్యపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ఏపీకి శాపం కాదా?
- కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచినా, అప్పర్ భద్ర.. లోయర్ భద్ర. సింగూరు ప్రాజెక్టుల నిర్మాణం తలపెట్టినా అభ్యంతరం చెప్పరా?
- ఈ నెల 22, 23 తేదీల్లో బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ విచారణలో రాష్ట్ర వాదనలు గట్టిగా వినిపించాలి
- స్వప్రయోజనాలకోసం రాష్ట్ర, రైతుల ప్రయోజనాలు గాలికి వదిలేయడాన్ని టీడీపీ ఎంతమాత్రం సహించదు

అమరావతి: తెలుగు నేలకు ప్రాణాధారమైన కృష్ణా నదీ జలాల పంపకాల్లో ఏపీ, తెలంగాణకు గతంలో కేటాయించిన వాటాలను పున:పరిశీలించాలని తాజాగా కేంద్రప్రభుత్వం బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌ను ఆదేశించినా, ఏపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం బాధాకరమని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శించారు. పట్టించుకోవాల్సిన వారే అచేతనావస్థలో ఉండటం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టుతో సంబంధం లేకుండా ఏపీ - తెలంగాణ నీటి కేటాయింపుల సమస్యను బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎలా పరిష్కరిస్తుంది.. అసలు ఆ దిశగా కేంద్రం ఎలా ఆదేశాలిచ్చిందని ప్రశ్నించారు.

అంతర్రాష్ట్ర నదీజలాల వివాద పరిష్కార చట్టం - 1956లోని, ఆర్టికల్స్ 3, 5 కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811టీఎంసీల కృష్ణాజలాల కేటాయింపులపైనా, గోదావరి జలాలకు సంబంధించిన అదనపు నీటి మళ్లింపుపైనా సమీక్ష జరిపి, వాటిని రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పున:పంపిణీ లేదా కేటాయింపు చేయాలని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ను కేంద్రప్రభుత్వం గత నెలలో ఆదేశించింది. 2013లో బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ జరిపిన నీటి కేటాయింపుల్లోనే ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందని గతంలోనే మన రాష్ట్రం తరుపున ట్రిబ్యునల్ ఎదుట వాదనలు వినిపించి, సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్లు వేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశంపార్టీ కూడా నీటికేటాయింపుల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని కోరతూ మరో స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టులో వేసింది. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులకు సంబంధించిన అవార్డు అమలైతే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, ముఖ్యంగా ఏపీలోని రాయలసీమ, ప్రకాశం జిల్లాలోని కొన్నిప్రాంతాలు ఎడారిగా మారే అవకాశముందని అందులో పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలకు తాత్కాలికంగా జరిపిన కృష్ణా జలాల కేటాయింపులపై పున:సమీక్ష చేయాలని తెలంగాణ కూడా ఒక స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది. కర్ణాటక, మహారాష్ట్రలు కూడా పిటిషన్లు వేశాయి. మొత్తంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు సంబంధించి 5స్పెషల్ లీవు పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణపెండింగ్‌లో ఉంది.అత్యున్నత న్యాయస్థానంలో వివాదం అపరిష్కృతంగా ఉండగానే కేవలం తెలంగాణ, ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాలపైనే బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ సమీక్ష చేయాలని కేంద్రప్రభుత్వం ఆదేశించడాన్ని ఏమనుకోవాలి? కేంద్రప్రభుత్వం.. తెలంగాణ పక్షం వహించి ఏపీకి అన్యాయం చేస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదు.

2013లో తెలంగాణ-ఏపీ నీటి కేటాయింపులపై బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుని సుప్రీంకోర్టుతో సంబంధం లేకుండా ఎలామారుస్తారని కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నాం? బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన రిట్ పిటిషన్ల విషయం తేలకుండానే కేంద్రం కొత్తగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు నీటికేటాయింపులపై సమీక్ష చేసే అధికారం కట్టబెట్టడం ఎంతమాత్రం చట్టబద్ధం కాదు. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ అభిప్రాయపడుతున్నట్టుగా ఉమ్మడి ఏపీకి కృష్ణా బేసిన్ నుంచి ఎప్పుడూ 2,578 టీఎంసీలు కాదుకదా.. దానిలో సగం నీరు కూడా అదనంగాపై ప్రాంతాల నుంచి రాలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులన్నీ ప్రధానంగా మిగులు జలాలపైనే ఆధారపడి ఉన్నాయి. రాష్ట్రానికి రావాల్సిన మిగులు జలాల్లో కూడా తెలంగాణకు వాటా ఇవ్వాలని చెప్పడం నిజంగా బాధాకరం. మిగులుజలాలపై ఏపీకి ఉన్నహక్కులు మొత్తం హరించేలా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ వ్యవహరిస్తోందని విజయ్ కుమార్ విమర్శించారు.

### కృష్ణాజలాల్లో ఏపీకి జరుగుతున్న అన్యాయంపై జగన్ ఎందుకు నోరెత్తడం లేదు?

కృష్ణాజలాలపై ఏపీకి ఉన్న వాటాపై గట్టిగా నిలదీయాల్సిన పాలకులు మిన్నకుండిపోయారు. కేవలం మొక్కుబడిగా సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ వేసి వైసీపీ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. గతంలో జలదీక్షలు



చేసిన జగన్మోహన్ రెడ్డి, నేడు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి.. అన్ని రాజకీయపార్టీలు.. రైతులు.. రైతుసంఘాలు.. ప్రజాసంఘాలతో చర్చలు జరిపి, రాష్ట్రప్రయోజనాల పరిరక్షణ కోసం ఎలా ముందుకెళ్లాలనే దిశగా ఎందుకు ఆలోచించడం లేదు? కృష్ణా జలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ - తెలంగాణకు కేటాయించిన నీటి కేటాయింపులపై పున:సమీక్ష చేయాలని కేంద్రమిచ్చిన ఆదేశాలను జగన్ సర్కార్ తీవ్రంగా వ్యతిరేకించాలి. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పూర్తిగా అమల్లోకి రాకముందే మహారాష్ట్ర 90 టీఎంసీల కృష్ణానీటిని, కర్ణాటక 300 టీఎంసీలు వాడుకునేలా చేపట్టిన ప్రాజెక్టుల విషయాన్ని కూడా ఏపీ లేవనెత్తాలి. నవంబర్ 22, 23 తేదీల్లో బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎదుట వాదనలు జరగనున్నాయి. ఆ వాదనల్లో ఏపీ గొంతు సమర్థవంతంగా వినిపించకపోతే అంతిమంగా నష్టపోయేది రాష్ట్రమే. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎదుట సరైన వాదనలు వినిపించకుండా రాష్ట్రప్రయోజనాలు దెబ్బతీసింది. అధికారానికి వచ్చిన కొత్తల్లో కేసీఆర్ తో అంటకాగి.. తెలంగాణ భూభాగం మీదుగా ఏపీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి.. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలపై ఎందుకు నోరెత్తడు? కేసీఆర్ చెప్పాడనే జగన్ పోలవరం ఎత్తు తగ్గించడానికి కూడా సిద్ధమయ్యాడు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తుని 514 నుంచి 524 అడుగులకు పెంచడానికి కేంద్రం అనుమతులు ఇచ్చినా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించలేదు. నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం.. జగన్ ఏనాడూ నీటి కేటాయింపులు.. నీటినిల్వలపై దృష్టిపెట్టింది లేదు. తుంగభద్ర నదిపై కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్ట్ లను కూడా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదు. అప్పర్ తుంగ..అప్పర్ భద్ర..సింగటూరు ప్రాజెక్టుల వల్ల రాష్ట్రానికి, మరీ ముఖ్యంగా రాయసీమకు జరిగే నష్టం జగన్ కు కనిపించడం లేదా? రాష్ట్రంలోని కరువు మండలాలు కూడా సక్రమంగా గుర్తించలేని ఈ ముఖ్యమంత్రి.. రాబోయే కరువుని ముందే అంచనావేసి...రైతాంగాన్ని కాపాడలేని ఈ అసమర్థ ముఖ్యమంత్రి రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన కృష్ణా జలాలు సాధిస్తాడా విజయ్ కెమార్ ప్రశ్నించారు.

### రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన కృష్ణాజలాలను వదిలేస్తానంటే టీడీపీ చూస్తూ ఊరుకోదు

ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కేటాయించిన కృష్ణజలాలపై మాత్రమే పున:సమీక్ష చేయాలని కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకున్న నిర్ణయమే అసంబద్ధం.అంతరాష్ట్ర నదీజలాల వివాద చట్టం ప్రకారం నదీ జలాల కేటాయింపులపై సమీక్ష చేసే అధికారాన్ని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కు కట్టబెట్టడమే చట్టవిరుద్ధం. అంతరాష్ట్ర నదీజలాల వివాదపరిష్కార చట్టం 1956ను కేంద్ర ప్రభుత్వం 2002లో సవరించింది. సవరించిన చట్టంలోని సెక్షన్-4, ఆర్టికల్ 2 ప్రకారం 2002కు ముందున్న నదీజలాల అవార్డ్సను కొత్తగా వచ్చే ట్రిబ్యునల్స్ సమీక్ష చేయకూడదనే నిబంధన ఉంది. బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులకు సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలు సుప్రీంకోర్టు డిక్రీతో సమానమైనవి. అలాంటి ఆదేశాలపై సమీక్ష చేసే అధికారం బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు లేదు. పోలవరం కుడికాలువ ద్వారా కృష్ణాడెల్టాకు తరలించే గోదావరి నీటిలో వాటా అడుగుతున్న తెలంగాణ... కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 213 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణాబేసిన్‌లో కలుపుతున్నప్పుడు ఆ నీటిలో కూడా ఏపీకి వాటా ఇవ్వాలిగా! ఈ వాదనను బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎదుట కేంద్రం ఎందుకు ఉంచలేదు? గోదావరి-కృష్ణా జలాల్లోనే పనిగట్టుకొని ఏపీకి ఎందుకు అన్యాయం చేస్తున్నారు? జగన్ సర్కార్ ఇతరపార్టీలను కలుపుకొని నీటి వివాదాలపై కేంద్రప్రభుత్వంతో ఎందుకు సంప్రదింపులు జరపడంలేదు? నేడు జగన్ అధికారంలో ఉండొచ్చు..రేపు మరొకరు ఉండొచ్చు.. కానీ రాష్ట్రానికి అన్యాయం చేయడం..భవిష్యత్ తరాలకు తీరని ద్రోహం చేయడం.. రైతాంగాన్ని వంచించడం ఎంతమాత్రం సరైన విధానం కాదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలోఉన్నా ఎప్పుడూ ప్రజల కోసం.. రాష్ట్రప్రయోజనాల కోసమే పోరాడింది. జగన్మోహన్‌రెడ్డి కృష్ణాజలాలపై రాష్ట్రానికి అన్యాయం చేస్తుంటే టీడీపీ చూస్తూ ఊరుకోబోదని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

---

## విషయం లేని అడ్డగోలు మాటలు

# సజ్జల తీరుపై టీడీపీ నేత జవహర్ ధ్వజం

- సజ్జలకు సాంబార్ అన్నం మీద ఉన్న శ్రద్ధ సబ్జెక్ట్ పై ఉండదు
- జగన్‌కి పిచ్చి ముదిరి చంద్రబాబుపై రోజుకొక అక్రమ కేసు పెడుతున్నాడు
- దళిత మహిళానేతపై అక్రమ కేసు పెట్టడం ఏ రకమైన సామాజిక న్యాయం?
- ఎన్నికల్లో నిజాయితీగా గెలిచే సత్తా లేకనే జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలు

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి సాంబార్ అన్నం మీద ఉన్న శ్రద్ధ సబ్జెక్ట్‌పై ఉండదు.. తానే అపర మేధావినన్నట్టు అడ్డగోలుగా మాట్లాడటం తప్ప ఆయన మాటల్లో అసలు విషయం ఉండదని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి కేఎస్ జవహర్ అన్నారు. జగన్‌కి ఉన్న పిచ్చి ముదిరి చంద్రబాబుపై రోజుకొక అక్రమ కేసు పెడుతున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో జవహర్ విమర్శించారు. ఇసుకలో రూ.40 వేల కోట్లు దోపిడీ చేసిన జగన్‌రెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టడం సిగ్గుచేటు. సామాజిక న్యాయం అంటూ చంకలు గుద్దుకుంటూ..దళిత మహిళా నేతపై అక్రమ కేసు పెట్టడం ఏ సామాజిక న్యాయం? ఉచిత ఇసుక రద్దు చేసి, 40 లక్షల మంది కార్మికుల్ని రోడ్డున పడేసి 160 మంది భవన నిర్మాణ కార్మికుల్ని బలిగొన్న దుర్మార్గుడు జగన్ రెడ్డి. ఇసుకను మీరు దోచేసి ఉచితంగా ఇసుక ఇచ్చిన చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టటం సిగ్గనిపించటం లేదా? బడుగు, బలహీన వర్గాలకు ఉచితంగా ఇసుక ఇవ్వటమే చంద్రబాబు చేసిన తప్పా?

టీడీపీ హయాంలో ఏపీఎండీసీని నోడల్ ఏజెన్సీగా నియమించి, దానిద్వారా మహిళా సమాఖ్యలకు ఇసుక రీచ్ లు అప్పగించాలని.. తద్వారా వచ్చే లాభాలలో 25శాతం ఆదాయం మహిళా సంఘాలకు దక్కేలా చేయాలని ఆదేశిస్తూ జీవో - 94 ఇచ్చాం. ఈ డ్వాక్రా మహిళలలో అధిక శాతం బడుగు, బలహీన వర్గాలే. ఆ వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటం ఇష్టం లేకనే.. నాడు జగన్, వైసీపీ నేతలు ఇసుక లో అవినీతి అంటూ తప్పుడు ప్రచారం చేశారు. వైసీపీ పదేపదే పనిగట్టుకొని మరీ ఇసుక తవ్వకాలపై నిరాధార ఆరోపణలు చేస్తుండటంతో పాలసీ మార్చి ప్రజలకు ఉచితంగా ఇసుక అందించాం. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదు. చంద్రబాబునాయుడి హయాంలో ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ జరిమానా విధించిందని వైసీపీ చెబుతోంది. కానీ ఎన్జీటీ తుదితీర్పులో తాము గతంలో నియమించిన నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికతో పూర్తిగా సంతృప్తి చెందామని, ఇంకా అదనంగా ఎలాంటి నివేదికలు ఇవ్వాల్సిన పనిలేదని అభిప్రాయ పడింది. నిపుణుల కమిటీ చాలా స్పష్టంగా ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణానికి ఎటువంటి నష్టం జరగలేదని పేర్కొంది. ఈ విషయాన్ని వైసీపీ నేతలు ఎందుకు చెప్పటం లేదు? వచ్చే ఎన్నికల్లో నిజాయితీగా గెలిచే సత్తా లేకనే జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలకు తెరలేపారు. ఈ కుట్ర



రాజకీయాల్ని ప్రజలు చిత్తు చేసి వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించటం ఖాయమని జవహర్ స్పష్టం చేశారు.

మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**2014-2019 మధ్య ఏపీ సిఎంగా చంద్రబాబు నాయుడు గారు ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల శ్రేయస్సు కోసం, బిడ్డల బంగారు భవిష్యత్ కోసం, భావితరల జీవితాల్లో సంతోషం నెలకొల్పడానికి చేసిన కొన్ని మంచి పనులు.**



# మమ్మల్ని మన్నించండి బాబు గారు..!

తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో టిడిపి అధినేత ఎన్.చంద్రబాబునాయుడు ప్రతి గంట, ప్రతి నిమిషం, ప్రతి సెకండ్ ప్రజల కోసమే పరిశ్రమించారు. అటు ఉమ్మడి రాష్ట్రాన్ని, ఇటు రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారు. తెలుగు ప్రజల బిడ్డలకు మంచి భవిష్యత్తును అందించారు. అటువంటి నేతను అక్రమంగా అరెస్ట్ చేసి జగన్ రెడ్డి ప్రభుత్వం 52 రోజుల పాటు జైల్లో పెట్టి ఇబ్బందులుకు గురిచేసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేసిన అనేక మంచి పనులను అనేక మంది నెమరవేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, మా పిల్లల భవిష్యత్ కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన నిన్ను ఓడించి తప్పు చేశామంటూ చాలా మంది పశ్చాతప పడుతున్నారు. ముఖ్యంగా 2014-19 మధ్య కాలంలో విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సీమాంధ్ర స్వరూపాన్నే మార్చేసిన ఆయన విజన్, విధానాలు, కృషి గురించి శ్రీనివాస్ నాయుడు అనే ఒక సామాన్యుడు "మమ్మల్ని మన్నించండి బాబుగారు" అంటూ ఒక ఆన్‌లైన్ బుక్‌ను తయారు చేశారు. రాష్ట్రంలో నాటి, నేటి పరిస్థితిని గమనించి కలత చెందిన విశాఖ పట్నానికి చెందిన ఈయన ఈ సంకలనాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చారు. ఆ బుక్‌లోని వివరాలు మీకోసం వరుస రోజుల్లో అందిస్తున్నాం...

మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**10. చిన్న, సన్నకారురైతులకు ఒక్కొక్కరికీ రూ.50 వేల రూపాయల చొప్పున మొత్తం 24 వేల కోట్ల రుణమాఫీ చేశారు.**



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

11. 200 రూపాయల పించన్ 2,000 రూపాయలకు పెంచారు.




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

12. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఉద్దేశంతో రియల్ టైమ్ గవర్నెన్స్ పద్ధతిని నెలకొల్పారు.




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

13. తెలంగాణ నుంచి 7 ముంపు మండలాలను రాష్ట్రంలో కలిపి పోలవరం పనులు శరవేగంగా చేసి దాదాపు 70 % పూర్తి చేసి భారీ పురోగతి సాధించారు.




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

14. వైజాగ్ ప్రజల సహకారంతో కేవలం 10 రోజుల వ్యవధిలోనే ప్రళయ భీకరమైన హుద్ హుద్ సైక్లోన్ ను విజయవంతంగా ఎదుర్కొని వైజాగ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దారు.



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

15. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఫిన్ టెక్ వ్యాలీ, సిగ్నేచర్ టవర్స్, ఇన్నోవేషన్ టవర్ విశాఖలో నిర్మించి విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దారు.



మమ్మల్ని మన్నించండి బాబు గారు.

16. రాయలసీమను ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా మార్చారు.




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

17. విజయవాడ విమానాశ్రయానికి కొత్త టెర్మినల్ నిర్మించారు అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ కోసం పునాది వేశారు.




మమ్మల్ని మన్నించండి బాబు గారు.

**18. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆన్‌లైన్ ద్వారా వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు.**



# ఏపీ హేట్స్ జగన్ ఎందుకంటే..!

అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు మేళ్లు చేస్తానని జగన్‌రెడ్డి లెక్కకు మించి వాగ్దానాలు చేశారు. కానీ తీరా అధికారంలోకి వచ్చాక ఒక్కో వర్గం కడుపు కొట్టారు. ఉద్యోగులను దగా చేశారు. వారి పిఆర్‌సిలో కోత పెట్టారు. సిపిఎస్‌ను రద్దు చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారు. కార్మికులను ద్రోహం చేశారు. చంద్రన్న బీమాను ఎత్తివేసి వారి ఉసురుపోసుకున్నారు. అన్న క్యాంటీన్లను ఎత్తివేసి అసంఘటిత కార్మికుల కడుపులు కాల్చారు. కానీ రాష్ట్రాన్ని దోపిడీ చేసి తన ఆస్తులను మాత్రం పెంచుకున్నారు. గతంలో తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని లక్ష కోట్లపై దోచుకోగా ఈసారి వచ్చిన అధికారంతో దోచుకున్న మొత్తం కలిపితే దాదాపు మూడున్నర లక్షల కోట్లను తన బొక్కసంలో వేసుకున్నారు. అందుకే ఏపీ ప్రజలంతా జగన్‌రెడ్డిని ద్వేషిస్తున్నారు. ఉద్యోగులు, కార్మికులు జగన్‌రెడ్డిని ఎందుకు ద్వేషిస్తున్నారో టిడిపి విడుదల చేసిన ఏపీ హేట్స్ జగన్ అనే పుస్తకంలో వివరించారు.

## స్థానిక సంస్థల నిధులు, విధులు కత్తిరింపు - వికేంద్రీకరణకు తూట్లు

- 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీలు, మున్సిపాలిటీలకు 14, 15 వ ఆర్థిక సంఘం నుండి కేంద్రం విడుదల చేసిన రూ.12 వేల కోట్లు జగన్‌రెడ్డి దారి మళ్ళించాడు.
- గ్రామాలు, మున్సిపల్ సంస్థల్లో బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధుల్లేక రోగాలు పెరుగుతున్నవి.
- ఉపాధి హామీ పథకం నిధుల్ని కూడా దోచుకుంటున్నారు.
- వాలంటీర్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు డమ్మీలయ్యారు.

## ఉద్యోగులకు దగా

- చంద్రన్న ఇచ్చిన 43% పీఆర్‌సీని 23% కోత కోశారు.
- సీపీయస్ హామీపై మాట తప్పారు.
- కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ హామీపై మోసం చేశారు.
- ఉద్యోగులకు రూ.20 వేల కోట్లు బకాయిలు చెల్లించలేదు.
- సకాలంలో జీతాలు ఇవ్వడం లేదు.

## కార్మిక ద్రోహి జగన్‌రెడ్డి

- చంద్రన్న బీమా నీరుగార్చి కోటి 30 లక్షల మంది కార్మికుల భద్రతను బజారుపాలు చేశారు.
- అన్న క్యాంటీన్లు రద్దు చేసి అసంఘటిత కార్మికుల పొట్టగొట్టారు.
- ఇసుక, సిమెంటు ధరలు పెంచి భవన నిర్మాణాన్ని దెబ్బతీసి 30 లక్షల కార్మికుల ఉపాధిని దెబ్బతీశాడు.

## ఆర్థిక ఉగ్రవాది @ధనపిశాచి జగన్‌రెడ్డి

- ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాం కనుక హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.2 లోని 2,075 గజాల ఇంటి స్థలం అమ్ముకోవడానికి అనుమతి ఇవ్వమని 2000 సం॥లో జగన్‌రెడ్డి కుటుంబం నాటి చంద్రబాబు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నది.
- 2004లో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారు - ఓబులాపురం ఇనుప గనులు కొల్లగొట్టారు. 104 సెజ్‌ల పేరుతో రైతుల్ని బెదిరించి లక్ష ఎకరాలు స్వాధీనం చేసుకుని క్విడ్‌ప్రోకోకు పాల్పడి లక్ష కోట్లు దోపిడీ చేశారు.

**2004-2009 మధ్య జగన్ రెడ్డి కుటుంబ దోపిడి..............................రూ.1,03,000 కోట్లు**

**సీబీఐ గుర్తించిన అక్రమ ఆస్తుల విలువ........................................రూ.43,000 కోట్లు**

**సీబీఐ గుర్తించకుండా వదిలేసిన అక్రమాస్తుల విలువ..........................రూ.60,000 కోట్లు**

**2019-23 మధ్య సీఎంగా దోచుకున్న అక్రమ సంపాదన..........................రూ.2,55,500 కోట్లు**

**మొత్తం - రూ.3,58,500 కోట్లు**

## టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు

- దేవినేని ఉమామహేశ్వరరావు

పోలవరం (చైతన్యరథం): టీడీపీ పాలనతోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్పష్టం చేశారు. శుక్రవారం నాడు పోలవరం నియోజకవర్గం, పోలవరం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని స్థానిక పార్టీ నేతలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి... వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే అమలుచేసే గ్యారెంటీ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అందులో మహిళలకు సంబంధించి మహాశక్తి, రైతులకు అన్నదాత, యువకులకు యువగళం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి రక్షిత మంచి నీటి పథకంతో పాటు పూర్ టు రిచ కార్యక్రమాలు అమలుచేస్తామని తెలియజేశారు. గత నాలుగేళ్లుగా ప్రజలు వివిధ సమస్యలతో బాధపడుతున్నారని, వాటిని వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. సంక్షేమం పేరుతో ఒక చేత్తో ఇస్తూ... ప్రజల నడ్డి విరిచేలా పన్నుల భారం మోపుతోం దన్నారు. ఒక పక్క బటన నొక్కుతూనే మరో పక్క పేద ప్రజల నుంచి గల్లాపట్టి పన్నులు వసూలు చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని కోరారు.



## రాజకీయ కుట్రతోనే చంద్రబాబు పై అక్రమ కేసులు

- బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



రాజోలు (చైతన్యరథం): రాజకీయ కుట్రతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. క్లస్టర్ 8, యూనిట్ 31 లో వేగివారిపాలెం, పాలగుమ్మి, బి సావరం గ్రామాల బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రజా వేదిక సమావేశాన్ని వేగివారిపాలెం యంద్ర దొరబాబు షాపుల వద్ద నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు లేక వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అనేక తప్పుడు కేసులను బనాయించి చంద్రబాబును మానసికంగా కృంగదీయాలని ప్రయత్నం చేస్తుందని ఇటువంటి ఆటలు చంద్రబాబు ముందు సాగవని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఇటీవల పెట్టిన కేసులు అన్నీ, కోర్టుల ముందు నిలబడే పరిస్థితి కనిపించక మరల కొత్తగా మద్యం టెండర్ల పై కేసు పెట్టడం హాస్యాస్పదం అన్నారు. జగన్ రెడ్డి నువ్వు తెచ్చిన మద్యం పాలసీ పై సిబిఐ విచారణ కోరే దైర్యం ఉందా అని ప్రశ్నించారు. నువ్వు అమ్మే నకిలి మద్యం వల్ల లక్షలాది మంది ప్రజల ఆరోగ్యాలు నాశనం అయిపోయాయి అన్నారు. అనేక వేలమంది ప్రాణాలు కోల్పోయారని, కొన్ని లక్షల కుటుంబాలు ఆర్థికంగా క్రుంగిపోయాయని అన్నారు. నువ్వా చంద్రబాబు పై మద్యం కేసు పెట్టేది, రాష్ట్రంలో చిన్న పిల్లాడిని అడిగిన చెబుతాడు నీ మద్యం దోపిడీ గురించి అని గొల్లపల్లి అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం లో బూత్ కన్వీనర్లు, టీడీపీ నాయకులు 45 రోజుల్లో అన్నీ కుటుంబాలకు సందర్శించి ఈ కార్యక్రమం యొక్క వివరాలను ప్రజలకు తెలియజేస్తూ బాండ్లను ప్రజలకు అందజెయ్యాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గుబ్బల శ్రీనివాస్, అడబాల సాయిబాబా, కేతా శ్రీనివాస్, మంగెన భూదేవి, యంద్ర దొరబాబు, వానరాసి శ్రీరాములు, మామిడిశెట్టి సాయికృష్ణ, కదలి పెద్ద, నరుకుల కృష్ణ, బొడ్డపల్లి చిట్టిబాబు, పెచ్చెట్టి శ్రీనివాస్, చాగంటి స్వామి, వీరవెంకట సత్యనారాయణ, దాకే ఏడుకొండలు, కదలి మోహన్, కట్టా భగవాన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చేతగాని తనం వల్లే రైతులకు ఈ దుస్థితి!



- పంట నష్టపోయిన రైతులకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్
- టీడీపీ ఇంచార్జి శావల దేవదత్

తిరువూరు (చైతన్యరథం): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి సాగర్ జలాలు శ్రీశైలంలో నీరు తీసుకు రావటంలో సీఎం జగన్ పూర్తిగా విఫలం చెందాడు.. నష్టపోయిన రైతులకు ఎకరానికి 50,000 రూపాయలు ఇవ్వాలని తెదేపా ఇన్చార్జీ శావల దేవదత్ డిమాండ్ చేశారు.. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సోమకుంట, పోతుల చెరువుల ఆయకట్టులో ఎండిపోయిన పంట పొలాలను తెదేపా ఇన్చార్జీ శావల దేవదత్,ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు పరిశీలించారు. ఎన్టీఆర్ జిల్లానే కాదు రాష్ట్రం వ్యాప్తంగా వరి, పత్తి, మిర్చి పంటలు ఎండి పోతున్నాయి.. సీఎం జగన్మోహన్ రెడ్డి చేతగానితనం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు.. సీఎం జగన్మోహన్ రెడ్డికి వ్యవసాయ శాఖ మీద కానీ ముందస్తు చర్యలు లేకపోవడం వల్ల ఈ దుస్థితి వచ్చిందని తెలిపారు..టీడీపీ నాయకులు వివిధ హోదాలో ఉన్న వారు గత నెల రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఈ ప్రభుత్వం పట్టించుకో లేదు.. స్థానిక ఎమ్మెల్యే రక్షణనిధి ఊరు ఊరు తిరిగి బటన్ నొక్కుతున్నారు అని చెబుతున్నారు కానీ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించడానికి ఈ ఎమ్మెల్యేకు సమయం లేదను కుంటా.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపి జగన్ మిగతా పంటలు పత్తి మిరప పంట కైనా నీరు ఇచ్చి కాపాడాలని కోరుతున్నామన్నారు.

## ముఖ్యమంత్రిగా అధికారాలు వాడుకోవడం తప్ప, బాధ్యతలు పట్టని వ్యక్తి జగన్..

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో త్రాగు, సాగు నీటి పై సమీక్షలు, చర్యలు కనిపించవు. ఉన్న నీటి వనరులను ఎలా వినియోగించి పంటలను కాపాడి, రైతులకు నష్ట భారం తగ్గించాలనే ఉద్దేశం, ప్రణాళిక ఈ ప్రభుత్వంలో కనిపించదు.
వ్యవసాయ ఆధారిత రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులకు కరువు సాయం అందించాలనే కనీస స్పృహ లేని ముఖ్యమంత్రి జగన్.. ప్రజలు తనను ఎందుకు ఎన్నుకున్నారో అనేది మర్చిపోయిన జగన్, తన అక్రమార్జన కోసం తన బెయిల్ పొడిగింపు కోసమే ముఖ్యమంత్రి పదవి అనేట్టు ఆ పదవిని కాపాడుకోవడానికే ప్రతిపక్షాలపై ఒకదాని తర్వాత మరొక కేసు నమోదు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సొంత మద్యం బ్రాండ్లతో సురక్షితం కాని మద్యాన్ని అమ్ముతున్న జగన్మోహన్ రెడ్డి నాటి తెలుగుదేశం ప్రభుత్వంపై మద్యం విక్రయాల పై కేసులు నమోదు చేస్తాడు, తెలుగుదేశం ఉచితంగా ఇసుక ఇస్తే అందులో అవినీతి జరిగిందంటాడు.. వెయ్యని రింగ్ రోడ్డుకు అలైన్మెంట్ మార్చారని కేసు పెడతాడు. అక్రమంగా చంద్రబాబు పై నమోదు చేసిన స్కిల్ కేసులోనూ ఈరోజుకీ ఒక్క ఆధారం లేకనే చార్జిషీట్ వేయలేదన్నారు. చంద్రబాబు అవినీతి చేయలేదని ప్రజలు నమ్మారు కనుకనే బెయిల్ పై విడుదలైన ఆయనకు రాత్రింబవళ్లు ఎదురు చూసి ఘన స్వాగతం పలికారు. తాను ఓడిపోతే మరలా జైలుకు పోతాననే భయంతోనే జగన్ విచక్షణ మర్చి పోయి ఉన్మాదిలా ప్రవర్తిస్తున్నాడన్నారు. ఇలా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించిన నేతలు, ఉన్మాదుల్లా ప్రవర్తించిన ఎందరో నియంతలు ప్రజాపోరాటాలతో కాలగర్భంలో కలిసిపోయారు. రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డికి అదే గతి పడుతుందని హెచ్చరించారు.

## ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపిన జగన్ రెడ్డికి పరాభవం తప్పదు



- గోకవరంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ మహాశక్తి ప్రచారం

గోకవరం (చైతన్యరథం) : బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గోకవరం టౌన్ లో గోకవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మాజీ జడ్పీటీసీ పాలూరి బోసు బాబు, కంచుమర్తి రాఘవ ముఖ్య అతిధిలుగా పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మినీ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశక్తి చైతన్య రథయాత్ర కు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి లబ్ది చేకూరుతుందని వారు తెలియజేశారు. ప్రతీ వీధిలోను మహిళలందరూ పర్యటించి ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన హామీలను వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి గాను, జ్యోతుల నెహ్రూను ఎమ్మెల్యే గాను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ప్రజల నెత్తిన ఆర్థిక భారాన్ని మోపిన జగన్ రెడ్డి కి పరాభవం తప్పదని దాదాపు 38 కేసుల్లో ఆర్థిక నేరస్థుడిగా ఉన్న జగన్ రెడ్డి 43 వేల కోట్ల రూపాయలు దోచుకుని పదేళ్ల నుంచి బెయిల్ పై ఉండి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ తనపై చర్యలు తీసుకోకుండా వ్యవస్థలను మేనేజ్ చేయడంలో జగన్ ఆరితేరారన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన సంక్షేమాన్ని ముక్కుపిండి వసూలు చేసే జగన్ రెడ్డికి ప్రజా సంక్షేమాన్ని నడుపుతామని చెప్పుకునే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో గునిపే భరత్, కోట సత్తిబాబు, మేడిశెట్టి వీరబాబు, స్టూడియో రాజ్, అడబాల సింగరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కరువు మండల జాబితాలో చెన్నేకొత్తపల్లి మండలాన్ని చేర్చండి..

- ఓటర్ లిస్టును పారదర్శకంగా అమలుపరచండి - తెలుగుదేశం శ్రేణుల వినతి



చెన్నేకొత్తపల్లి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలు జాబితా ప్రచురించినప్పటికీ చెన్నేకొత్తపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించక పోవడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలుగు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని మండల ఎమ్మార్వోకి అదేవిధంగా అగ్రికల్చర్ ఆఫీసర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఏ విధమైన పంటవేసినా రైతులు నష్టాన్ని చవి చూడడమే తప్ప కనీసం గిట్టుబాటు కూడా రాకపోయినా సంగతి ఈ అధికారులకు తెలియదా... ఏ విధమైన రైతంగం చూసిన మొత్తం వస్తవ్యస్తంగా ఏర్పడిన సంగతిని దృష్టిలో ఉంచుకొని కరువు మండలాల జాబితాలో తప్పనిసరిగా చెన్నేకొత్తపల్లి మండలాన్ని చేర్చాలని, లేనియెడల రైతుల ఆధ్వర్యంలో ధర్నా సైతం వెనకాడబోమని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధికారులకు హెచ్చరించారు.

అదేవిధంగా మండలంలోని ఏ పోలింగ్ బూత్ లిస్ట్ లో చూసినా చనిపోయిన వారివి కానీ పూర్తిగా ఊరి నుండి వెళ్లిపోయిన వారిని కానీ తొలగించలేదని, ఓటర్ లిస్టును సమర్థవంతంగా పారదర్శకంగా మరొకసారి వెరిఫికేషన్ చేసి సంబంధిత మరణించిన వారి అదేవిధంగా ఊరి నుంచి వెళ్ళిపోయిన వారిని గుర్తించి ఓటర్ లిస్టుపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మార్వోకి తెదేపా శ్రేణులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవస్థల్ని మేనేజ్ చేయడంలో జగన్‌రెడ్డి దిట్ట : యరపతినేని

గురజాల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసి, దేశ విదేశాల్లో ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన, ఆంధ్రప్రదేశ్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి ఇప్పటికి 52 రోజులు జైల్లో ఉంచి అడుగడుగున వ్యవస్థల్ని మేనేజ్ చేసి బెయిల్ రాకుండా అడ్డుకున్నారు. మరలా ఇప్పుడు సంబంధం లేని కేసులు, మీరు దేంట్లో అయితే అక్రమాల్లో ఇన్వాల్వ్ అయ్యారో, అవినీతిలో ఇన్వాల్వ్ అయ్యారో ఒకటి ఇసుక, రెండు లిక్కర్, మూడు మైనింగ్ ఈ మూడు వ్యవస్థల్ని మేనేజ్ చేసి మీరు ఇష్టారాజ్యంగా ఉపయోగించుకొని వేలకోట్ల రూపాయలు దండుకుంటు న్నారు. ఇసుకలో 40 వేల కోట్లు దండుకున్నారు. మైనింగ్ లో లక్ష కోట్లు దండుకున్నారు. ఈ లిక్కర్లో లక్ష కోట్లు దండుకున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం హయాంలో లిక్కర్ పాలసీ అంటే త్రీమెన్ కమిటీతో టెండర్లు పిలిచి, టెండర్లలో ఎవరైతే పార్టిసిపేట్ చేశారో వాళ్లతో మాట్లాడి బ్రాండెడ్ లిక్కర్ ని ఆరోజు సరఫరా చెయ్యడం జరిగింది. కానీ మీరు వచ్చిన తర్వాత మీ జగన్మోహన్ రెడ్డి సొంత కంపెనీల్లో తయారు చేసిన లిక్కర్, అవి స్టాండర్డ్ కంపెనీస్ కూడా కావు. ఒక విషపు రంగు నీళ్లు తయారుచేసి, ఈరోజు ఆ లెక్కలు కూడా మీ ప్రైవేట్ ఖాతా లకు ఆ డబ్బులను మళ్లించి మీ పైశాచికత్వం వల్ల, మీ డబ్బు సంపాదన వల్ల 70 వేల మంది పేద ప్రజానీకం మీరు సరఫరా చేసే లిక్కర్ని తాగి చనిపోయారు. దాదాపు 2 లక్షల మందికి పైగా అవయవాలు పాడైపోయి పక్షవాతం తోని మంచంలో ఉన్నారు. ఇది పాపం కాదా జగన్ మోహన్ రెడ్డి? నువ్వు తప్పు చేసి మరలా ఏ తప్పు చెయ్యని చంద్రబాబు నాయుడుపై కేసులు పెడితే, రేపు మేము వచ్చిన తర్వాత మీ మీద ఎన్ని వేల కేసులు పెట్టాచ్చో! ఒకసారి పరిస్థితిని కూడా అర్థం చేసుకోండి.

ఈరోజు ప్రజలు కూడా ఆలోచించే పరిస్థితికి వచ్చారు. అదేవిధంగా మీరు చూస్తే ఇసుక పాలసీ, ఆరోజు ఇసుక ఉచితంగా ఇచ్చాం. పేద ప్రజలు ఆ రోజు డబ్బులు ఎక్కువ ఖర్చు లేకుండా ఇల్లు కట్టుకొని, తర్వాత భవన నిర్మాణ కార్మికులు కూడా ఆరోజు బ్రహ్మాండంగా పనులు చేసుకుని జీవించారు. కానీ ఈరోజు శాండ్ అంతా కూడా అవినీతిలో సెంట్రలైజ్ చేసి, మీ తమ్ముడికి జేపీ ఇండస్ట్రీస్ ను ఇచ్చి శాండ్ మొత్తం కూడా అవినీతిలో సెంట్రలైజ్ చేసి దోచుకునే పరిస్థితిని నువ్వు తెచ్చి మరలా శాండ్ ని మేము ప్రజలకు ఉచితంగా ఇస్తే, మేం తప్పు చేశామని మీ ఎంక్వైరీలతోని కంప్లైంట్ ఇప్పించారు.

వైసీపీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఇష్టారాజ్యంగా ఇంకా 20 కేసులు ఉన్నాయి... ఇంకా 30 కేసులు ఉన్నాయి... అని మాట్లాడుతున్నారు. పెట్టండి. మీరు పెట్టి ఎవరైతే నోరు పారేసుకున్నారో, ఎక్సైజ్ దాంట్లో ఆ నారాయణస్వామి మంత్రి మాట్లాడాడు. నీ మీద కూడా మేము ఎన్ని కేసులు పెట్టాలో మేము కూడా ఆలోచిస్తాం. దీనికి సహకరించిన అధికారులు ఎవరైనా సరే గుర్తు పెట్టుకోండి భారీ మూల్యం చెల్లిస్తారు. ఈ క్రిమినల్ కి, ఈ ముద్దాయికి, ఈ నేరచరిత్రుడికి, ఈ ఆర్థిక ఉగ్రవాదికి సహకరించిన ఆ అధికారులు, చంద్రబాబు నాయుడు గారి పైన కంప్లైంట్ ఇచ్చి ఎఫైర్ కట్టించిన అధికారుల్ని ఖచ్చితంగా జైలుకు పంపుతాం. మీ అవినీతిని వెలికి తీస్తాం. ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో ఈరోజు మీరు చేసిన అవినీతిని కూడా చర్చించుకునే పరిస్థితికి వచ్చారు.

ఏ మచ్చలేని చంద్రబాబుపై మీరు ఈరోజు ఈ విధంగా చేస్తే, పూర్తిగా అవినీతిలో కూరుకుపోయి వ్యవస్థల్ని మేనేజ్ చేసిన మిమ్మల్ని శాశ్వతంగా జైల్లో పెట్టే పరిస్థితులు వస్తాయనే సంగతి కూడా ఈ వైసిపి సైకోలు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అందుకనే ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండి రాష్ట్రంలో ఈరోజు జరుగుతున్న పరిస్థితుల్ని పూర్తిగా అవగాహన చేసుకుని వచ్చే ఎన్నికల్లో 155 సీట్లు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, ప్రజలు అప్రమత్తంగా ఉండి రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు కూడా చర్చ పెట్టుకుని పార్టీలకు అతీతంగా ఈ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాల్సిన అవసరం కూడా ఉంది.

రెండూ పల్నాడులలో కూడా మాచర్ల, గురజాల నియోజవర్గాలలో ఓటర్ల వెరిఫికేషన్ లో కూడా అధికారులు ఈరోజు నిష్పక్షపాతకంగా వ్యవహరించాలి. ఎక్కడైతే మీరు ఓట్ల విషయంలో పక్షపాతం చూపించి, అధికార పార్టీ చెప్పినట్లుగా మీరు చేస్తే మీరు కూడా ఇంటికి పోయే పరిస్థితి వస్తుందన్న సంగతి కూడా గుర్తుపెట్టుకోవాలి. అదేవిధంగా పల్నాడు ప్రాంతంలో ఉన్న పోలీసులు కూడా



సమనయనం పాటించాలి. ఇప్పుడు దాకా మీకు ఉన్న ఒత్తిడులు కూడా, బాగా ఒత్తిడులు పెట్టి తప్పుడు కేసులు పెట్టించారు.

ఇప్పటికైనా సమనయనం పాటించి ఒత్తిళ్లకు లొంగకుండా ఎటువంటి అక్రమ కేసులు కూడా పెట్టకుండా చూసుకోవాలి. ఎందుకంటే రేపు అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీ. నాలుగు నెలల్లో ఇంటికి పోయే వైసిపి నేతల మాటలు విని మీరు గనుక అడ్డగోలుగా వ్యవహరిస్తే దానికి మీరు కూడా బాధ్యులుగా, బాధ్యత వహించాల్సిన పరిస్థితులు భవిష్యత్తులో ఉంటాయని సంగతి కూడా అధికారులు, అన్ని డిపార్ట్మెంట్లో ఉన్న అధికారులు కూడా గుర్తు పెట్టుకుని తప్పుడు కేసులు బనాయించే విధానాన్ని మానుకోవాలని కూడా చెప్తున్నామని హెచ్చరించారు.

# ఫ్యాబ్రికేటెడ్ కేసుల ఫేక్ సీఎం



- జీసీలను అణచివేయాలని చూస్తున్న జగన్ రెడ్డికి బుద్ధి చెబుతాం
- ఇసుక అక్రమ కేసును నిరసిస్తూ జగన్ రెడ్డికి ఇసుకాభిషేకం చేసిన వీరంకి వెంకట గురుమూర్తి

విజయవాడ (చైతన్యరథం): నాలుగున్నరేళ్లుగా నిందలేయడం తప్ప నిరూపించలేని సిగ్గులేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, తాజాగా ఉచిత ఇసుకలోనూ అవినీతి అనడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాల వారికి అండగా నిలవడమే లక్ష్యంగా నాడు చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చారు. కానీ, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇసుక మొత్తాన్ని పందికొక్కులా బొక్కుతూ తాడేపల్లి కొంపను కాసులతో నింపుకుంటున్నాడు. అలాంటి వ్యక్తి ఫ్యాబ్రికేటెడ్ కేసులతో తెలుగుదేశం పార్టీనేతలన్ని ఇబ్బంది పెట్టాలనుకుంటున్నాడన్నారు. ఇసుక పేరుతో తప్పుడు కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ విజయవాడలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జగన్ రెడ్డికి ఇసుకతో అభిషేకం చేశారు. చంద్రబాబు సహా తెలుగుదేశం పార్టీ నాయకులపై ఇప్పటి వరకు 200కి పైగా కేసులు నమోదు చేసిన జగన్ రెడ్డి, ఒక్క కేసులో కూడా ఛార్జిషీట్ ఎందుకు దాఖలు చేయలేకపోయారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఛార్జిషీట్ దాఖలు చేయాలంటే అవినీతి జరిగినట్లు నిరూపించాలి. కానీ చంద్రబాబు తాను అవినీతికి పాల్పడను, తన వారినీ పాల్పడనీయననే సిద్ధాంతంలో ఇన్నాళ్లూ బతికారు. ఇకపైనా బతుకుతారని ఛాలెంజ్ చేశారు. ఇసుక తవ్వకాల కోసం నియమించిన జేపీ వెంచర్స్ సంస్థ గడువు ముగిసినా ఇంకా ఎందుకు తవ్వకాలు చేస్తున్నారు? రాష్ట్రంలో ఇసుక తవ్వకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని ఎన్.జి.టి చెప్పిన విషయం వాస్తవం కాదా! స్వయంగా గనులు శాఖ మంత్రి జిల్లాలోనే ఇసుక అక్రమాలు జరిగాయని ఎన్.జి.టీ 18 కోట్లు జరిమానపై సి.ఐ.డి కేసు ఎందుకు నమోదు చేయలేదో సీఐడీ అధికారులు సమాధానం చెప్పగలరా?అని ప్రశ్నించారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రూ.43వేల కోట్లు దొబ్బితిన్న జగన్ రెడ్డి అందరూ తనలాగానే అవినీతి చేస్తారనుకోవడం సిగ్గుచేటు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇసుక లోడింగ్ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలవారు లోడింగ్ చేసే వారని , ఒక్కొక్క కార్మికుడు రోజుకు 2000 లు సంపాదించేవాడని అన్నారు. ఇసుక రవాణాకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తీసుకు వెళ్లడం వలన చిన్నా సన్నకారు రైతులను ఆదుకోవడం జరిగిందని అన్నారు.వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్ రెడ్డి ఇసుక లోడింగ్ కు పెద్ద పెద్ద ప్రొక్లెన్లను, రవాణాకు 10 టైర్ల లారీలను ఉపయోగిస్తున్నారని అన్నారు. ఈ విధంగా జగన్ రెడ్డి క్వారీ కార్మికులు చిన్నా సన్నకారు రైతులనోట్లో మట్టి కొట్టి, వారి జీవన విధానాన్ని దెబ్బ కొట్టిన నువ్వు పేదల పక్షపాతి అని చెప్పుకోవడంసిగ్గుచేటని అన్నారు. జగన్ రెడ్డి నీ నరనరాన పెత్తందారీ విధానాలు జీర్ణించుకు పోయాయని అన్నారు. కొల్లు రవీంద్రపై మద్యం కేసు, పీతల సుజాత, దేవినేని ఉమ, చింతమనేని ప్రభాకర్ పై నిన్న ఇసుక కేసు పెట్టడం జగన్ రెడ్డి ఫ్యాక్షనిజానికి నిదర్శనం అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎంతగా వేధించాలని ప్రయత్నించినా తెలుగుదేశం పార్టీ గెలుపును ఆపడం జగన్ రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా ఆపలేదని వీరంకి వెంకట గురుమూర్తి ఛాలెంజ్ చేశారు.

# రాష్ట్రం బాగుండాలంటే.. బాబు గెలవాల్సిందే !

- నరసరావుపేటలో స్థానిక 9వ వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ
- ముఖ్య అతిథిగా హాజరైన యువనేత డా.చదలవాడ అదిత్య

నరసరావుపేట (చైతన్యరథం): అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పౌర హక్కుల్ని గౌరవించి, ప్రజల్ని అభివృద్ధి వైపు నడిపించే చంద్రబాబును గెలిపించుకుంటేనే మనం, మన భవిష్యత్ తరాలు అభివృద్ధి చెందుతాయని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట యువ నేత డా.చదలవాడ ఆదిత్య పేర్కొన్నారు.నరసరావుపేట పట్టణంలోని స్థానిక 9వ వార్డులో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.చదలవాడ ఆదిత్య హాజరయ్యారు. తెలుగుదేశం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వివరించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ ఆదిత్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న మన దేశం ముందుకు సాగాలంటే ప్రతి ఒక్కరూ ప్రజ సంక్షేమం కోసం పాటుపడాలన్నారు.యువత రాజకీయాల్లోకి వచ్చినపుడే రాష్ట్రం బాగుపడుతుందని, వినూత్న మైన ఆవిష్కరణలు,వినూత్న ఆలోచనలతో మరింత ముందుకు సాగే అవకాశం ఉంటుందన్నారు.గ్రామ స్థాయిలో ఉండే టీడీపీ కార్యకర్తల్లో అధిక శాతం యువకులే ఉన్నారన్నారు.వారంతా ఏకమై పిడికిలి బిగించి ముందుకు కదిలితే తెలుగుదేశం పార్టీ గెలుపును అడ్డుకునేదెవరు అని ప్రశ్నించారు. మన భవిష్యత్తు మన



చేతుల్లోనే ఉందని పిలుపునిచ్చారు.ఈమధ్యనే జగన్ రెడ్డి రాజకీయ సలహాదారుడైన ప్రశాంత్ కిశోర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాడని అన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో ప్రకటించిది చూశాక జగన్ రెడ్డికి మతి భ్రమించింది అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో పిచ్చి పిచ్చి నిర్ణయాలతో రాష్ట్రాన్ని నేరాలకు కేంద్రంగా మార్చాడుని మండిపడ్డారు.ఇలాంటి తుగ్లక్ ముఖ్యమంత్రిని గద్దె దించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య బద్ధమైన ప్రభుత్వాన్న ఏర్పాటు చేసుకుందామని డా.ఆదిత్య ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి రవి,మన్నన్ షరీఫ్,డా. పీర్,రహమాన్, సైదవాలి, రాఫీఉద్దీన్, మస్తాన్ వాలి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వ్యథలు వినలేని స్థితిలో
# దిక్కుమాలిన జగన్ రెడ్డి ప్రభుత్వం

- తెలుగు రైతు సంఘం నేతలు

చిలకలూరిపేట (చైతన్యరథం):రాష్ట్రంలో కరవు కనలేని, రైతుల వ్యథలు వినలేని స్థితిలో దిక్కుమాలిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉందని తీవ్రస్థాయిలో తెలుగు రైతు సంఘం నేతలు ధ్వజమెత్తారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రర రావు , చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అంబటి సొంబాబాబు, కరవు మండలలు ప్రకటించటం పై ప్రభుత్వాని డిమాండ్ చేస్తూ వారు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ఆ ప్రాంతం ఈ ప్రాంతం అనే తేడా లేకుండా కరవు తీవ్ర స్థాయిలో ప్రభావం చూపిస్తోంది. ఎక్కడ చూసినా ఎండిన పంటలు, మండుతున్న రైతుల గుండెలు కరవు తీవ్రతకు అద్దం పడుతున్నాయని వెల్లడించారు. 30 లక్షల ఎకరాల్లో సాగు తగ్గితే 103 మండలాల్లో కరవు ఉందని ప్రకటించడం దారుణమైన విషయం అని మండిపడ్డారు. ఎక్కడో అంటే అనుకోవచ్చు... ఈ ముఖ్యమంత్రి తన సొంత వైఎస్సార్ కడప జిల్లాలో కూడా కరవు కనిపించక పోతే ఎలా? అని ప్రశ్నించారు. వారిని ఆదుకోవడం



మాట అటుంచి వేళాపాళ లేని కరెంటు కోతలో మరింత ఉసురు తీసుకుంటున్నారు. ఈ రోజు రాష్ట్రంలో ఒక్క రైతు అయినా సంతోషంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కరువు మండలాలలో, పల్నాడు జిల్లా లోని కరువు మండలాలు ఈ ముఖ్యమంత్రి కి కనపడలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పల్నాడు జిల్లాలోని కరువు మండలాలను ప్రకటించాల్సిందిగా డిమాండ్ చేశారు.

# పరాకాష్టకు చేరిన జగన్మోహన్‌రెడ్డి పిచ్చి

- పిచ్చోడికి ఓట్లు వేశామని బాధ పడుతున్న రాష్ట్ర ప్రజలు
- 13వ డివిజన్లో భవిష్యత్తుకు గ్యారంటీలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందని, అందుకు నిదర్శనం ఆయన ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలేనని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోని 13వ డివిజన్ జేడినగర్లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొని డివిజన్లోని ప్రతిఇంటికి వెళ్ళి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ పథకాల గురించి కరపత్రాలను అందచేసి వివరించారు. అనంతరం రజక సోదరుడు కె. నాగరాజుకు స్వయం ఉపాధి నిమిత్తం రూ.20 వేలు విలువ చేసే ఇస్త్రీ బండిని గద్దె రామమోహన్ సొంత నిధులతో ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందని అన్నారు. చంద్రబాబునాయుడు హాయంలో అంతర్జాతీయ బ్రాండ్లు, అన్ని నాణ్యతా ప్రమాణాలు పాటించి తయారు చేసిన నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు అందించామని ఆ మద్యాన్ని తాగి ఎవ్వరూ కూడా రాష్ట్రంలో అనారోగ్యానికి గురికాలేదన్నారు. వైఎస్. జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో పిచ్చి పేర్లతో వచ్చిన కల్తీమద్యానికి బానిసలయిన ఎంతో మంది మరణించారని చెప్పారు. మద్యం తాగి మరణించిన వారి కుటుంబాలు ఇప్పుడు అల్లాడుతున్నాయన్నారు. జగన్ ప్రభుత్వం విక్రయించిన మద్యాన్ని తాగి చాలా మంది తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. నాణ్యమైన మద్యాన్ని విక్రయించిన చంద్రబాబు నాయుడుపై కల్తీ మద్యం అమ్మారంటూ ఇప్పుడు జగన్మోహన్రెడ్డి కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఇల్లు నిర్మాణం చేసుకునే వారికి కేవలం నామమాత్రము రవాణా ఛార్జీలు అంటే కేవలం రూ.1500లకు ఇసుక చంద్రబాబునాయుడు ప్రభుత్వ హాయంలో అందించామని, జగన్మోహన్రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత ఇసుక ధర రూ.15 వేలకు చేరిందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఇసుకు బ్లాక్ మార్కెట్‌కు తరలించి ఎక్కువ ధరకు విక్రయిస్తున్న జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఇసుకు తక్కువ ధరకు విక్రయించిన చంద్రబాబునాయుడిపై ఇసుక అధిక ధరకు విక్రయించారంటూ ఇప్పుడు కేసులు పెడుతున్నారని చెప్పారు. ఇసుకను బ్లాక్ మార్కెటుకు తరలించి జగన్మోహన్రెడ్డి అనుచరులు డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు అన్ని చూస్తుంటే గతంలో జగన్మోహన్రెడ్డికి పిచ్చి ఉందని అనే వారని ఇప్పుడు అ మాటలు వాస్తవమేనని అనిపిస్తుందన్నారు. ఇటీవల కాలంలో జగన్మోహన్రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు. జగన్మోహన్రెడ్డికి గత ఎన్నికల్లో ఓట్లు వేసిన వారందరూ కూడా ఒక పిచ్చి వాడికి ఓట్లు వేశామని బహిరంగంగానే చెబుతున్నారన్నారు.

**కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ..** నూకరాజు అనే పార్టీ కార్యకర్తకు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో రూ.25 వేలు విలువ చేసే ఇస్త్రీ బండిని ఉచితంగా అందచేశారని తూర్పు నియోజకవర్గంలోని పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా ఉండే వ్యక్తి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. పేదలకు కష్టం వస్తే వెంటనే కనిపించే వ్యక్తి గద్దె రామమోహన్ అన్నారు. 2024 ఎన్నికల్లో కూడా గద్దె రామమోహన్ను మళ్ళీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా నగర పరిధిలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలు కార్పోరేషన్కు తీసుకురాలేకపోయారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీపీకి గుణపాఠం చెబుతారన్నారు.

**రజక చైతన్య వేదిక నాయకుడు ఊకోటి శేషగిరిరావు మాట్లాడుతూ..** నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అండగా ఉంటున్నారన్నారు. బొగ్గును రాయితీ ధరకు అందిస్తామమని వైఎస్. జగన్మోహన్రెడ్డి ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు అ హామీని నెరవేర్చలేదన్నారు. నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ రజకుల సంక్షేమానికి ఎంతో పాటు పడ్డారన్నారు.

**వేదిక కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..** చంద్రబాబునాయుడు హాయంలో ఆదరణ పథకం పెట్టి బీసీలకు అండగా ఉన్నారన్నారు. రజకులకు ఎమ్మెల్సీ ఇస్తామని జగన్మోహన్రెడ్డి చెప్పారని ఇప్పటికీ ఆ హామీని కూడా నిలబెట్టుకోలేదన్నారు. రజకులను మోసం చేశానని జగన్మోహన్రెడ్డి ఒప్పుకోవాలన్నారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో రజకులంతా చంద్రబాబు నాయుడికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు గద్దె ప్రసాద్, పేరేపి ఈశ్వర్, రాధారపు యల్లబాబు, కొప్రపాటి శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీనివాసరావు, నూతి శ్రీనివాసరావు, శొంఠి సాయిలక్ష్మి, హారిక, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేసిన జగన్

- ఎన్నికల సమయంలో మహిళలను నమ్మించి మోసం చేసిన జగన్
- మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



**నూజివీడు (చైతన్యరథం) :** అధికారంలోకి రాగానే మద్యాన్ని నియంత్రిస్తామని, ఆడపడుచుల పసుపు కుంకుమలు కాపాడతామని నమ్మించి ఎన్నికల సమయంలో వాగ్దానం చేసి మహిళల ఓట్లతోనే గద్దె నెక్కిన వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి నేడు రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేసి మహిళల నమ్మించి మోసం చేశాడని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరు మండలం, గుళ్ళపూడి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలకోట్ల రూపాయలు అప్పులు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగినా వీటి నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మహిళలపై దాడులు అధికమయ్యాయని విమర్శించారు. మరో వైపు గత నాలుగున్నరేళ్లలో మద్యం అమ్మకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, డిస్టలరీలను జగన్ స్వాధీనం చేసుకొని సొంత బ్రాండు తయారు చేసి రూ.వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. అటు తిరిగి ఇటు తిరిగి ఇప్పుడు చంద్రబాబుపై కేసు పెట్టడం వెనుక కుట్రకోణం ఉందన్నారు. ప్రభుత్వ పరంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకొనేటప్పుడు బిజినెస్ రూల్స్ ప్రకారం సంబంధిత శాఖ కార్యదర్శి/ముఖ్యకార్యదర్శి/ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాత్రమే జీఓలు జారీ చేస్తారన్నారు. నాడు జీవో జారీ చేసిన అజేయ కల్లాంను విడిచిపెట్టి చంద్రబాబుపై కేసు పెట్టడం ద్వారా ప్రభుత్వ అసలు నైజం వెల్లడైందన్నారు. ఎన్నికల తర్వాత జగన్, సజ్జల, విజయసాయిరెడ్డి సహా పలువురు బ్యూరోక్రాట్లు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.

## ఓటర్ సర్వేలో తప్పులను వెంటనే సరిచేయాలి

- ఎంఆర్‌ఓకు వినతిపత్రాన్ని అందజేసిన అత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు



రాప్తాదు (చైతన్యరథం): నియోజకవర్గం, అత్మకూరు మండలంలో ఇరు పార్టీల బిఎల్ఏ లు, ఎన్నికల సంఘం నుండి బిఎల్ఓలు కలిసి ఓటర్ సర్వే నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా చనిపోయిన ఓటర్లను అలాగే ఇతర ప్రాంతాలకు వివాహమై అలాగే శాశ్వతంగా తరలి వెళ్లిన వారిని, డబుల్ ఎంట్రీ ఓట్లను గుర్తించి తొలగించాలంటూ ఇరు పార్టీల వారు బిఎల్ఓల సమక్షంలో సర్వే చేయడం జరిగింది. కానీ సర్వే అనంతరం గత నెల 27 తారీఖున విడుదలైన కొత్త జాబితాలో ఎటువంటి తొలగింపులు జరగలేదు. ఓటర్ సర్వే జరిగిన కూడా జాబితాలో ఎటువంటి మార్పు లేకుండా తప్పులు తడకగా ఉందని వెంటనే వాటిని తొలగించి కొత్త జాబితా విడుదల చేయాలని ఆత్మకూరు మండల తాసిల్దారు కి మండల తెదేపా కన్వీనర్ శ్రీనివాసులు మండల తెలుగుదేశం నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు రాష్ట్ర టీసీ సెల్ ఉపాధ్యక్షులు భూమే వెంకటనారాయణ,వడ్డే నాగేంద్ర,మాజీ సర్పంచ్ బాలా నాయక్, లక్ష్మీనారాయణ,అంకే అనంద్, గుజ్జుల వెంకటేష్, బొమ్మయ్య, ముట్టాల నరసింహులు రామంజి పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబుతోనే సాధ్యం!



- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అలం నరసానాయుడు

**నార్పల (చైతన్యరథం):** మండలం కేసేపల్లి గ్రామం లో భావితరాల భవిష్యత్తు మన ప్రాంతం మన ఊరు అభివృద్ధి చెందాలంటే ఒక చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ సైనికులై కృషిచేసి సీఎంగా చంద్రబాబునాయుడుని చేయటమే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అంటూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, ప్రజా వేదిక, రచ్చబండ కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు అలం నరసానాయుడు అధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పై ప్రజలకు వివరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రచ్చబండలో గ్రామస్తులు స్థానిక సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా అలం నరసానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై రాజకీయ కక్ష ధోరణితో అక్రమ కేసులు పెట్టిన ప్రజాభిమానం ముందు అక్రమ కేసులు ఏమాత్రం పని చేయవన్నారు వైసీపీ పార్టీకి గడ్డుకాలం దాపురించిందని ప్రజల చేతిలో భూస్థాపితం చేయడం ఖాయమన్నారు. బాబు -షూరిటీ సూరిటి భవిష్యత్తు గ్యారెంటీ పథకాన్ని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ ముందు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు,యూనిట్ ఇంచార్జులు బూత్ కమిటీ ఇంచార్జ్ లు, మండల సీనియర్ నాయకులు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు



**నెల్లూరు (చైతన్యరథం):** 33వ డివిజన్ కు చెందిన స్థానికులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని, తెలుగుదేశం పార్టీ వైపు ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారని, ప్రతి కార్యకర్త ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రజలందరికి మనవి చేస్తున్నా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు.

## చంద్రబాబు కేసులపైన ఉన్న శ్రద్ధ

# రైతులపై ఎందుకు లేదు జగన్ !

**- సోమిశెట్టి సూటి ప్రశ్న**



**కోడుమూరు (చైతన్యరథం):** రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్. జగన్మోహన్రెడ్డికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడుని కేసులలో ఇరికించేందుకు చూపుతున్న శ్రద్ధ రాష్ట్ర రైతాంగంపై ఎందుకు చూపడం లేదనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. వారు కోడుమూరు ఇన్చార్జీ అకెపోగు ప్రభాకర్తో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒకపక్క వర్షాభావ పరిస్థితుల కారణం గా రైతులు సమూలంగా దెబ్బతిన్నారనీ అలాంటి రైతన్నలను రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా ఆదుకుం టుందో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మో హన్రెడ్డి ఎక్కడ కూడా ప్రస్తావించడం లేదంటే వారికి రైతులపై ఏపాటి అవగాహన, ప్రేమఉందో తేటతెల్లమౌతుం దనీ అన్నారు. గత ఎన్నికలకు ముందు తాను అధికారంలోకి వస్తే రైతుల సమస్యలను అన్నివిధాలుగా ఆదుకుంటాననీ గొప్పలు చెప్పిన జగన్ నేడు వర్షాలు లేక, తొలకరిలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు అప్పులు చేసి వేసుకున్న పంటలు ఎండిపోయాయనీ, జలాశయాలలో నీరులేక రైతులు పంటపొలాలలో వేసుకున్న బోర్లు ఇంకిపోయాయి, కొన్ని చోట్ల బోర్ల ద్వారా వ్యవసాయాన్ని సాగు చేసుకుంటున్న రైతులకు విద్యుత్ కోతలు, నాణ్యమైన విద్యుత్ లేక మోటార్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా నష్టాలకు గురైతున్నారు. దీనికి తోడు రైతులు ఉపయోగించే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి వారికి ఆ దిశగా కూడా నష్టం కల్గిస్తున్నారనీ, మోటార్లకు మీటర్లు పెట్టుకొనకుంటే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వబోమనీ ఖచ్చితంగా చెప్పి రైతుల పాలిటి కంఠకులుగా మారారనీ, దిక్కుతోచని స్థితిలో ఉన్నటువంటి రైతులు ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనలేక ఆత్మహత్యలే శరణ్యమంటున్నారనీ తెలియజేశారు. ఒక పక్క శ్రీశైలం జలాశయంలో ఉన్న కొద్దిపాటి నీటిని పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రం వాడుకుంటుంటే, రాయలసీమ ఎడారిగా మారిపోతుంటే, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పల్లెత్తిమాటకూడా మాట్లాడటం లేదు.

అసలు జగన్మోహన్రెడ్డి రాష్ట్ర రైతాంగాన్ని ఏమి చేయదల్చుకున్నారని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు ఉన్నతాధి కారులతో సమీక్షలు నిర్వహించి, ఉన్న నీటిని రైతులు ఎలా ఉపయోగించుకుంటే వారికి ప్రయో జనం చేకూరుతుందో అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే వారు, అలాగే రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా 9 గంటల పాటు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయించి రైతులు ఉపయోగించుకునే బోర్లకు నాణ్యమైన విద్యుత్ అందించే వారనీ ప్రస్తుతం ఎప్పుడు కరెంట్ వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియనీ అయోమయంతో రైతాంగం కొట్టుమిట్టాడుతుంటే ముఖ్యమంత్రి జగన్రెడ్డి మాత్రం అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన మాఫీయా గ్యాంగ్లతో మద్యం, ఇసుక, మైనింగ్, వంటి వాటి ద్వారా లక్షల కోట్లు దోచేస్తున్నారనీ, ఇప్పటి వరకు చంద్రబాబు నాయుడుపైనా, తెలుగుదేశం పార్టీ నాయకుల పైనా కక్షసాధింపు రాజకీయాలు చేసి ప్రజలు తనకిచ్చిన పుణ్యకాలం కాస్త పూర్తిచేసుకున్న జగన్ రెడ్డి మిగిలిన ఈ 5 మాసాలైనా ప్రజలకోసం పనిచేయాలనీ, రాష్ట్రరైతులు ఎదుర్కొనుచున్న సమస్యలపై దృష్టి పెట్టి అన్నం పెట్టే రైతులను ఆదుకునేందుకు కృషిచేయాలనీ డిమాండ్ చేస్తున్నాను. .జేమ్స్. కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, పి. చిన్న మారెన్న, మంచాలకట్ట భాస్కరరెడ్డి, షేక్షావలి, మొదలగు వారు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం అందాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలవాలి



**- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటూరి**

**కందుకూరు (చైతన్యరథం) :** గత ప్రభుత్వంలో లాగా అందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. పట్టణంలోని 17వ వార్డు నారాయణ స్కూల్, రాయి వారి అరుగు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారంలో నాగేశ్వరావు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ మినీ మేనిఫెస్టోలోని అంశాలను స్థానికులకు నాగేశ్వరరావు వివరించారు. పేదల కోసం అప్పట్లో చంద్రబాబు నాయుడు కందు కూరు పట్టణంలో 1400 మందికి జి ప్లస్ త్రీ ఇల్లు నిర్మిస్తే... నాలుగున్నర సంవత్సరాలుగా లబ్ధిదారులకు ఇవ్వకుండా పక్కన పెట్టారని నాగేశ్వరరావు విమర్శించారు. చంద్రబాబుకి, తెలుగుదేశం పార్టీకి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతోనే నాలుగేళ్ల పాటు వాటి గురించి పట్టించుకోలేదన్నారు. తెలుగుదేశం హయాంలో కట్టిన ఇళ్లకు రంగులు వేసుకుని ఇప్పుడు ప్రారంభోత్సవాలు చేయడం చూస్తుంటే వాళ్లకి పబ్లిసిటీ పిచ్చి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సమస్యలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని, అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రాధాన్యత ఇస్తున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసులు, నాయకులు ముట్టే రామారావు, రావి వెంకటేశ్వర్లు, అత్తంటి మాధవ, అత్తంటి మాల్యాద్రి, దివి వెంకటేశ్వర్లు, నల్లూరి సింగయ్య, అమర రామలింగయ్య, జంపాల శ్రీకాంత్, కాకుమాని శ్రీనివాసులు, కాకుమాని అంజనేయులు, ముప్పవరపు వేణు, మచ్చా మనోహర్, షేక్ కరిముల్లా, , ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా!



**- రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**రాజమండ్రి (చైతన్యరథం):** తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంద ని సంక్షేమం,అభివృద్ధి తెలుగుదేశం పార్టీ రథచక్రాలు అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. స్టేడియం రోడ్డు కొబ్బరికాయలు మార్కెట్ దగ్గర ఉన్న సోమలమ్మ అమ్మవారి ఆలయంలో 28 వ వార్డు ఇంచార్జ్ శీలం గోవిందు అధ్వర్యంలో చంద్రబాబు జైలు నుండి విడుదలైన సందర్భంగా శాసనసభ్యులు గోరంట్ల, నాయకులు, మహిళలు కలిసి అమ్మవారికి 101 కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం బూత్ నెం 143 లో రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించి మహానాడు వేదికగా చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను రాస్తూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. నాడు తెదేపా హయాంలో అద్భుతంగా పురోగమించిన రాష్ట్రం .నేడు అధ:పాతాళానికి పడిపోయింది అని ఈ భస్మాసుర పాలనలో అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారు అని రైతులకు గిట్టుబాటు ధరలు లేక, మహిళా సాధికారత, భద్రత అటకెక్కింది అని పెట్టుబడుల మాటే లేదు, నిరుద్యోగం పెరిగిపోయింది. బడుగు బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యం అయ్యాయి. ప్రభుత్వ దోపిడీతో పేదలు మరింత పేదలు అయ్యారు అని గోరంట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సహజ వనరులను, ప్రభుత్వ, ప్రజల ఆస్తులను దోచేస్తూ సైకో ప్రభుత్వం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది.వైసీపీ మాఫియా రాజ్యంలో మీ భవిష్యత్తు మరీ ముఖ్యంగా మీ పిల్లల భవిష్యత్తు నాశనం అయ్యింది అని ఈ పరిస్థితుల్లో మళ్లీ నవ్యాంధ్రలో అందరి జీవితంలో వెలుగులు నింపడానికి టీడీపీ తలపెట్టిన ఒక గొప్ప కార్యక్రమమే "బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ అని రాష్ట్ర నిర్మాణంలో మహిళలు కీలక పాత్రను పోషిస్తున్నారు. అయినా ఆర్థిక స్వయం పరిపుష్టి లేక వారి శక్తి యుక్తులు పూర్తిస్థాయిలో వినియోగ పడటం లేదు. మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడేటట్లు చేస్తూ.. మహాశక్తి పథకంలోని ప్రతి ఒక్కటిని విశదీకరించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని దానికోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గోరంట్ల అన్నారు.

## హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

**- హమాలీ కార్మికుల చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపిన నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి**



**నెల్లూరు (చైతన్యరథం) :** కోవూరు మండలంలోని ప్రైవేటు గొడౌన్లలో పనిచేస్తున్న కార్మికులు తమ కూలి రేటు పెంచాలని కోరుతూ, గత తొమ్మిది రోజులుగా ఇనమడుగు సెంటర్లో నీ గొడౌన్ల వద్ద అందోళన చేస్తుండగా,తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి.. అందోళన చేస్తున్న శిబిరంను సందర్శించి, ఆందోళన చేస్తున్న వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా చేజర్ల మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో హమాలీ కూలీలకు ఒక బస్తాకి రూ.7 ఇస్తుండగా కోవూరు మండలం లోని ప్రైవేట్ గొడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు ఒక బస్తాకు రూ 2.90 పైసలు మాత్రమే ఇస్తున్నారు. అన్ని ప్రాంతాలలో ఏవిధంగా ఇస్తున్నారో ఇక్కడ కూడా అదే కూలి ఇవ్వాలని గత తొమ్మిది రోజులుగా ఇనమడుగు సెంటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేస్తున్న అధికారులు ఎవరూ కూడా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. తమ కూలి పెంచాలని ఆందోళన చేస్తున్న హమాలీల ను పక్కన పెట్టి, ప్రైవేటు గొడౌన్ల యజమానులు బయట ప్రాంత వారిని తెచ్చి వారితో పనులు చేయించడం తగదన్నారు. స్థానికంగా నెలకొల్పిన పరిశ్రమలలో స్థానికులకే 70 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వమే చట్టం చేస్తే, ఇక్కడ బయట ప్రాంతం వారి చేత పనులు ఎలా చేయిస్తారన్నారు. గత తొమ్మిది రోజులుగా కార్మికులు తమ డిమాండ్ల సాధన కొరకు అందోళన చేస్తున్న, సంబంధిత అధికారులు స్పందించక పోవడం దురదృష్టకరమని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు కార్మికులు,ప్రైవేట్ గొడౌన్ల యజమానులతో చర్చలు జరిపి ఇద్దరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలని కోరారు. హమాలీ కార్మికులు, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు వారు చేస్తున్న అందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటురు విజయ్,చిల్లకలూరు నిరంజన్ రెడ్డి,వహీద్, రియాజ్,కలామ్,కాకి భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

## బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు : రాజ్‌గోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట (చైతన్యరథం):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలో సీతారాంపురంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరా మ్ పాల్గొని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే లబ్ధిదారులకు చేకూరే ప్రయోజనాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించి కరపత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లా డుతూ.. చంద్రబాబు నాయుడు తోనే మన రాష్ట్రానికి భవిష్యత్తు అని అన్నా రు. చంద్రబాబు నాయుడు ని ధైర్యంగా ఎదుర్కోలేక వ్యవస్థలను అడ్డం పెట్టుకొని తప్పుడు కేసులతో జైల్లో పెట్టి పబ్బం గడపాలని జగన్ చేస్తున్న ప్రయత్నాలను కోర్టులు సహించవన్న నిజాన్ని గ్రహించా లన్నారు. ప్రజలందరూ మీ అరాచక పాలనను గమనిస్తున్నారని బాబు పాలన తోనే భవిష్యత్తు ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారం లోకి తీసుకురావడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని ప్రజల విశ్వసి స్తున్నారన్నారు.



# చత్తీస్‌గఢ్‌కు బీజేపీ హామీల వర్షం

రాయపూర్: ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టోను కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు విడుదల చేశారు. 'మోదీ కి గ్యారెంటీ 2023' పేరుతో రాయపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. రాబోయే ఐదేళ్లలో ఛత్తీస్‌గఢ్‌ను పూర్తి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అమిత్‌షా హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'కృషి ఉన్నతి యోజన' కింద ఎకరాకు 21 క్వింటాళ్ల పంటను సేకరిస్తామని, వివాహిత మహిళందరికీ ఏడాదికి రూ.12,000 చొప్పున ఇవ్వాలని నిర్ణయించామని అమిత్‌షా చెప్పారు. రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రి యోజన కింద 18 లక్షల ఇళ్లు నిర్మిస్తామని, ట్యాప్‌ల ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన నీళ్లు అందిస్తామని, కౌలు రైతులకు వార్షికంగా రూ.10,000 సాయం అందిస్తామని, కొత్తగా 500 జన్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనికి ముందు, పండారియా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో ఉండేవన్నీ కుంభకోణాలేనని, బీజేపీకి అధికారం ఇస్తే అవినీతికి పాల్పడే వాళ్లను జైళ్లకు పంపుతామని అన్నారు. ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ కాంగ్రెస్‌కు 'ప్రీపెయిడ్ సీఎం' అని విమర్శించారు. రాష్ట్ర ఖజానాను కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో మతమార్పిడులు పెరిగిపోతుంటాయని, రాజ్యాంగం ప్రతి మనిషికి తమకు నచ్చిన మతవిశ్వాసాలు పాటించే హక్కు ఇచ్చినప్పటికీ పేద గిరిజనుల మతమార్పిడికి రాష్ట్ర యంత్రాగాన్ని కాంగ్రెస్ వినియోగిస్తోందని ఆరోపించారు. ఫలితంగా రాష్ట్రంలోని




ప్రతి ఇంట్లో, గ్రామంలో ఘర్షణలు తలెత్తుతున్నాయని, శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తోందని అన్నారు. కాగా, 90 అసెంబ్లీ స్థానాలున్న ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీకి తొలి విడతగా నవంబర్ 7న 20 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగనుంది. తక్కిన 70 నియోజకవర్గాల్లో నవంబర్ 17న తుది విడత పోలింగ్ ఉంటుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 సీట్లకు 68 స్థానాలు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. బీజేపీ కేవలం 15 సీట్లకే పరిమితమైంది. మాజీ సీఎం అజిత్ జోగి సారథ్యంలోని జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్ (జే) 5 సీట్లు, బీఎస్‌పీ 2 సీట్లు గెలుచుకున్నాయి.

# ఢిల్లీలో పెరిగిన కాలుష్య తీవ్రత

## - కేంద్ర ప్రభుత్వంపై ఆప్ విమర్శలు

ఢిల్లీ: దేశ రాజధానిలో రోజు రోజుకి వాయు కాలుష్య తీవ్రత పెరిగిపోతోంది. దీంతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేజ్రీవాల్ సర్కార్ కేంద్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేసింది. వాయు కాలుష్యం పెరుగుతున్నా.. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఆచూకీ లభించట్లేదని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఎద్దేవా చేశారు. ఢిల్లీ ప్రజలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నా.. బీజేపీలో చలనం లేదని అన్నారు. ఢిల్లీ కాలుష్యంపై పొరుగు రాష్ట్రాలతో కేంద్రం సమావేశాన్ని నిర్వహించాలని రాయ్ కోరారు. పొల్యూషన్ అరికట్టడానికి కేజ్రీవాల్ సర్కార్ తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. డీజిల్ వాహనాల రాకపోకలను నిషేధించినట్లు తెలిపారు. "ఈ సమస్య పరిష్కారంపై బీజేపీకి బాధ్యత లేదా? చర్యలు చేపట్టాల్సిన టైంలో వారంతా వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజీగా ఉన్నారు. ఢిల్లీ ప్రజలను కాపాడేదెవరు? ఇప్పటికే ఉత్తర భారతం మొత్తం వాయు కాలుష్యంలో చిక్కుకుంది" అని అన్నారు. ఢిల్లీలో నిన్న ఉదయం 10 గంటల నుంచి ఇవాళ ఉదయం 9 గంటల వరకు వాయు కాలుష్యం 351 పాయింట్ల నుంచి 471 పాయింట్లకు చేరుకుంది. శీతాకాలానికి తోడు కాలుష్యంతో ఢిల్లీ పరిసర ప్రాంతాల ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. దీంతో అప్రమత్తమైన కేజ్రీవాల్ సర్కార్ శుక్ర, శనివారాల్లో ప్రాథమిక పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను గురువారం సాయంత్రమే విడుదల చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు బడులకు నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. అదే టైంలో కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకోవడంతో రాజధాని ప్రాంతంలో చేపడుతున్న పలు నిర్మాణ పనులపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో అనవసరమైన నిర్మాణ కార్యకలాపాలను కేంద్ర కాలుష్య నియంత్రణ ప్యానెల్ నిషేధించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. కమీషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కూడా ఢిల్లీలో డీజిల్ వాహనాల రాకపోకల్ని నిషేధించింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 3లో భాగంగా శీతాకాలంలో వాయు



కాలుష్యాన్ని అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల్లో అవగాహన తీసుకు రావడానికి 'రెడ్ లైట్ ఆన్.. గాడీ ఆఫ్" అనే వినూత్న కార్యక్రమాలు కేజ్రీవాల్ సర్కార్ చేపడుతోంది. ఢిల్లీతో పాటు ఎన్ సీఆర్ పరిధిలోని రాష్ట్రాలకు సైతం కేంద్రం పలు నిబంధనలు విధించింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం వాయు నాణ్యత సూచి 0-50 మధ్య ఉంటే గాలి నాణ్యత "మంచిది", 51-100 "సంతృప్తికరమైనది", 101-200 "మితమైన", 201-300 "పేలవమైనది", 301-400 "చాలా పేలవమైనది", 401-500 "తీవ్రమైనది"గా పరిగణిస్తారు. 500 కంటే ఎక్కువ కాలుష్యం ఉంటే "అతి తీవ్రమైన" విభాగంలోకి వస్తుంది.

# క్షమాపణ చెప్పండి..

## - రాఘవ్‌చద్దాకు సుప్రీంకోర్ట్ ఆదేశం



న్యూఢిల్లీ: రాజ్యసభ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా కు సుప్రీంకోర్టు శుక్రవారంనాడు ఆదేశాలిచ్చింది. ఆయన తన సస్పెన్షన్‌పై నేరుగా రాజ్యసభ ఛైర్‌పర్సన్‌ను కలిసి బేషరతుగా క్షమాపణ చెప్పాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీ (సవరణ) బిల్లు-2023పై ప్రతిపాదిత సెలక్ట్ కమిటీకి అనుమతి తీసుకోకుండానే కొందరు సభ్యుల పేర్లను చేర్చారంటూ గత వర్షాకాల సమావేశాల్లో రాఘవ్ చద్దాను రాజ్యసభ నుంచి సస్పెండ్ చేశారు. రాఘవ్ చద్దాను సస్పెండ్ చేయాలంటూ పీయూష్ గోయెల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో సభ ఆమోదించింది. నిబంధనల ఉల్లంఘన, అనుచిత ప్రవర్తన, ధిక్కార ఆరోపణలపై అయనపై సస్పెన్స్ వేటు పడింది. దీనిపై సభా హక్కుల కమిటీ విచారణ జరిపి నివేదిక ఇచ్చేంత వరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని రాజ్యసభ ఛైర్మన్ ప్రకటించారు. దీనిపై రాఘవ్ చద్దా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

కాగా, సభా గౌరవాన్ని కించపరచే ఉద్దేశం తన క్లయింటుకు లేదని, అయన బేషరతుగా క్షమాపణ చెప్పేందుకు రాజ్యసభ ఛైర్‌పర్సన్ అపాయింట్‌మెంట్ కోరుతారని చద్దా తరఫు న్యాయవాది ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను సుప్రీంకోర్టు రికార్డు చేసింది. సభలోని వాస్తవాలు, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రాఘవ్ చద్దా క్షమాపణను సానుభూతితో పరిశీలించవచ్చని రాజ్యసభ ఛైర్‌పర్సన్‌కు కోర్టు సూచించింది. దీపావళి తర్వాత ఎంపీ పిటిషన్‌ను పరిశీలిస్తామని, ఇందుకు సంబంధించిన డెవలప్మెంట్ తమకు తెలియజేయాలని అటార్నీ జనరల్‌ను ఆదేశించింది.

# ఎంఐడీసీ కంపెనీలో భారీగా మంటలు

## - నలుగురు మృతి



రాయగఢ్: మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లా మహద్ మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏరియాలోని ఒక కంపెనీలో శుక్రవారంనాడు మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం చెలరేగింది. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో దట్టమైన పొగలు చుట్టపక్కలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా, ఐదుగురు గాయపడ్డారు. మరో 15 మంది జాడ ఇంకా తెలియలేదు. సమాచారం తెలిసిన వెంటనే ఐదు అగ్నిమాపక శకటాలు హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నాయి. కాగా, ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద శబ్దం వినిపించిందని చెబుతున్నారు. కంపెనీలో గ్యాస్ లీక్ అయినట్టు కూడా తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం పలువులు వర్కర్లు కంపెనీలో చిక్కుకుపోయారు. అయితే, ప్రమాదానికి కారణం ఏమటనేది అధికారులు ఇంకా నిర్ధారించలేదు.

# భరతనాట్యం చేస్తు ఔరా అనిపించిన మహిళా న్యాయమూర్తి

## - చప్పట్లతో మార్మోగిన ఆడిటోరియం

తిరువనంతపురం : స్టేజ్ పై భరతనాట్యం చేసి ఔరా అనిపించిన ఓ మహిళా జడ్జి. కేరళ ప్రభుత్వం నిర్వహిస్తున్న కేరళీయం వేడుకలో భాగంగా ఆమె తిరువనంతపురంలోని నిశాగంధి ఆడిటోరియంలో నృత్య ప్రదర్శన చేశారు. ఆమె ప్రదర్శనకు ప్రేక్షకులు, రాజకీయ నాయకులు ముగ్ధులయ్యారు. చప్పట్లతో అడిటోరియాన్ని మార్మోగించారు. కొల్లాం ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఈఎస్ఐ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సునీతా విమల్. కేరళీయం వేడుకల్లో ఆమె శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె లయకు తగ్గట్లు భరతనాట్యం చేసి అకట్టుకున్నారు. అయితే సునీత.. జడ్జి అని వీక్షకులకు చాలా మందికి తెలియదు. ఆమె నాట్యాన్ని చూసి జడ్జి అని తెలిశాక ఆశ్చర్యపడ్డారు. కేరళీయం వేడుకల్లో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవీ గోవిందన్, మాజీ మంత్రి కడకంపల్లి సురేంద్రన్ తదితరులు నేరుగా వేదిక వద్దకు వెళ్లి జస్టిస్ సునీతా విమల్‌ను అభినందించారు.

తాను మహిళా న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించినా భరతనాట్యాన్ని మర్చిపోలేదని కార్యక్రమం అనంతరం జస్టిస్ సునీతా విమల్ తెలిపారు. ఉదయం 4:30 గంటలకు లేచి 6 గంటల వరకు భరతనాట్యాన్ని సాధన చేస్తానని చెప్పారు. డ్యాన్స్



ఇష్టమా? లేక న్యాయమూర్తి వృత్తి ఇష్టమా.. అని విలేకరులు న్యాయమూర్తిని అడడగా.. తన మొదటి ప్రాధాన్యం జడ్జి వృత్తికేనని ఆమె తెలిపారు. కానీ రెండింటిని బ్యాలెన్స్ చేయగలనని ఆమె చెప్పారు. జస్టిస్ సునీత తన పాఠశాల రోజుల నుంచి భరతనాట్యం, మోహినిఅట్టం నేర్చుకున్నారు. జడ్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆమె ఖాళీ సమయం దొరికినప్పుడల్లా భరతనాట్యం సాధన చేస్తుండేవారు. ఇప్పటివరకు చాలా దేవాలయాల్లో ఆమె భరతనాట్యం ప్రదర్శన ఇచ్చారు.

# క్లోరిన్ గ్యాస్ లీక్..

## - ఆసుపత్రి పాలైన నర్సింగ్ విద్యార్థినులు



లక్నో: వైద్యాధికారి కార్యాలయం వద్ద ఉంచిన సిలిండర్ల నుంచి క్లోరిన్ గ్యాస్ లీక్ అయ్యింది. ఈ నేపథ్యంలో అక్కడ విధులు నిర్వహించిన నర్సింగ్ విద్యార్థినులు అస్వస్థత చెందారు. దీంతో వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఈ సంఘటన జరిగింది. అక్కడి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో) కార్యాలయంలోని క్యాంపస్‌లో క్లోరిన్ గ్యాస్ సిలిండర్లు ఉన్నాయి. ఒక సిలిండర్ నుంచి క్లోరిన్ గ్యాస్ లీక్ అయ్యింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తాత్కాలికంగా దానిని నియంత్రించారు.

కాగా, ఆ సిలిండర్ నుంచి క్లోరిన్ గ్యాస్ లీకేజీ ఆగలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం అక్కడ విధుల్లో ఉన్న పది మంది నర్సింగ్ విద్యార్థినులు అస్వస్థత చెందారు. దీంతో వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. క్లోరిన్ గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు గురువారం సాయంత్రం నుంచి క్లోరిన్ గ్యాస్ లీక్ అవుతున్నప్పటికీ అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంపై నర్సింగ్ విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి నిర్లక్ష్యం వల్ల తాము అనారోగ్యం పాలయ్యామని కొందరు యువతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# దుబాయ్ విమానాశ్రయంలో పాస్‌పోర్ట్‌లపై ప్రత్యేక స్టాంప్



నవంబర్ 6 నుండి 18 వరకు దుబాయ్ విమానాశ్రయాలకు చేరుకునే ప్రయాణీకులు వారి పాస్ పోర్ట్ పై ప్రత్యేక స్టాంప్ పొందుతారని గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ Xలో దుబాయ్ ఎయిర్‌పోర్ట్స్ స్మారక స్టాంపు విడుదల చేసింది. ఇది దుబాయ్ ఎయిర్ షో కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపింది. దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్ (DXB) లేదా దుబాయ్ వరల్డ్ సెంట్రల్ (DWC) ద్వారా ప్రయాణించినా, ప్రయాణీకులందికి ఈ ప్రత్యేక స్టాంపింగ్ చేయనున్నారు. దుబాయ్ ఎయిర్‌షో 18వ ఎడిషన్ విమానయాన, అంతరిక్ష రంగంలోని తాజా ఆవిష్కరణలు, ఉత్పత్తుల శ్రేణిని ప్రదర్శిస్తుంది. దుబాయ్ వరల్డ్ సెంట్రల్ (DWC)లో నవంబర్ 13 నుండి 17 వరకు జరిగే ఈ మెగా ఈవెంట్ కు 95 దేశాల నుండి 1,400 మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నారు. 180కి పైగా అత్యాధునిక వాణిజ్య, ప్రైవేట్, సైనిక విమానాలు ప్రదర్శనలో కొలువుదీరనున్నాయి.

## యాపిల్ వినియోగదారులకు హెచ్చరిక



యాపిల్ సపోర్ట్ నుండి వచ్చిన ఫేక్ టెక్స్ట్ మెసేజ్లకు వ్యతిరేకంగా యూఏఈ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ ఫిషింగ్ క్యాంపెయిన్ హెచ్చరిక జారీ చేసింది. యాపిల్ ఖాతా మూసివేయబడిందని లేదా తాత్కాలికంగా నిలిపివేయబడిందని క్లెయిమ్ చేసే చిన్న SMS సందేశాలను ఉపయోగించి ఫిషింగ్ జరుగుతుందని తెలిపింది. ఈ సందేశాలు ఖాతాకు లింక్ చేయబడిన ఫోన్ నంబర్, లేదా లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించింది. మెసేజ్‌లో అందించిన లింక్‌పై క్లిక్ చేసి, వారి యూజర్ అధారాలను అందజేయాలని కోరతారని, అలా చేస్తే స్కామర్‌లు వ్యక్తిగత డేటాను దొంగిలిస్తారని తెలిపారు. ఈ మెసేజ్లకు స్పందించడం లేదా అలాంటి లింక్ పై క్లిక్ చేయడం మానుకోవాలని అధికార నివాసితులను కోరింది.

స్కామ్‌ల బారిన పడకుండా కొన్ని టిప్స్‌ను నిపుణులు సూచించారు. సందేశంలో అందించిన ఏదైనా నంబర్‌ను సంప్రదించవద్దు. తెలియని మూలాల నుండి వచ్చే సందేశాలలోని లింక్‌పై క్లిక్ చేయవద్దు. మీ మొబైల్, యాప్‌లను స్థిరంగా అప్డేట్ చేస్తూ ఉండాలి. ఇలాంటి సందేశాలకు ప్రతిస్పందించవద్దు. మీ రహస్య సమాచారాన్ని ఎప్పుడూ ఎవరికీ తెలపవద్దు. మీ డేటాను క్రమం తప్పకుండా బ్యాకప్ చేసుకోవాలి. వ్యక్తిగత సమాచారాన్ని అభ్యర్థించే వచన సందేశాలను స్వీకరించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, మోసాలకు సంబంధించిన సమాచారం ఉంటే యూఏఈ సైబర్ సెక్యూరిటీ కౌన్సిలికి తెలియజేయాలని సూచించారు.

# ప్రవాసుల వర్క్ పర్మిట్ల తాత్కాలికంగా నిలిపివేత



కువైట్‌లో పబ్లిక్ అథారిటీ ఆఫ్ మ్యాన్ పవర్ (PAM) వెరిఫికేషన్ ప్రక్రియ కోసం వివిధ రంగాలలో వేలాది మంది ప్రవాసుల వర్క్ పర్మిట్ల పునరుద్ధరణను తాత్కాలికంగా నిలిపివేసింది. వర్క్ ఫోర్స్‌ను సర్దుబాటు చేయడానికి, జాబ్ మార్కెట్‌ను నియంత్రించడానికి జరుగుతున్న ప్రయత్నంలో ఇది భాగం అని PAM వారి అకడమిక్ సర్టిఫికెట్ల ప్రామాణికతను ధృవీకరిస్తోంది. వెరిఫికేషన్‌లో అన్ని ఉద్యోగ వివరాలు అకడమిక్ క్వాలిఫికేషన్‌తో ఉన్నాయో లేదో తనిఖీలు చేస్తున్నారు. ఉదాహరణకు, 'లీగల్ రీసెర్చర్' గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీని కలిగి ఉండాలని తెలిపారు.

### ఇరాన్‌లోని డ్రగ్స్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

## 32 మంది మృతి, 16 మంది గాయాలు

ఇరాన్‌లోని మాదకద్రవ్యాల పునరావాస కేంద్రంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో దాదాపు 32 మంది మరణించారు, 16 మంది గాయపడినట్లు ఇరాన్ స్థానిక మీడియా నివేదించింది. ఇరాన్‌లోని కాస్పియన్ సీ ప్రావిన్స్‌లోని గిలాన్‌లో ఈ ఘటన జరిగినట్లు ఇరాన్ వైర్ నివేదించింది. గాయపడిన వారిని టెహ్రాన్‌కు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్‌రౌడ్‌లోని ఆసుపత్రులకు తరలించారు.

# ఇజ్రాయెల్ చేరుకున్న అమెరికా విదేశాంగ మంత్రి



అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి ప్రారంభించిన తర్వాత తన మూడవ పర్యటన కోసం అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ శుక్రవారం టెల్ అవీవ్‌లో అడుగుపెట్టారు.

ఇజ్రాయెల్ సందర్శన సమయంలో, బ్లింకెన్ జోర్డాన్‌కు వెళ్లే ముందు ఇజ్రాయెల్ యొక్క ఉన్నత స్థాయి అధికారులను కలవాల్సి ఉంది. ఇజ్రాయెల్‌లో, అంతర్జాతీయ మానవతా చట్టానికి అనుగుణంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తనను తాను రక్షించుకోవడానికి ఇజ్రాయెల్ హక్కుకు అమెరికా మద్దతును బ్లింకెన్ పునరుద్ఘాటిస్తుంది, ఇజ్రాయెల్, వెస్ట్ బ్యాంక్, గాజాలోని అమెరికా పౌరులను రక్షించే ప్రయత్నాలను చర్చిస్తుంది, అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ ఒక ప్రకటనలో తెలిపింది.

బందీలను తక్షణమే విడుదల చేయడానికి, పాలస్తీనా పౌరులకు పంపిణీ చేయడానికి గాజాలోకి ప్రవేశించే మానవతా సహాయం యొక్క వేగం, పరిమాణాన్ని పెంచడానికి, వివాదం వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి బ్లింకెన్ కూడా పని చేస్తుంది.

మిడిల్ ఈస్ట్, ఆసియాలోని ఐదు దేశాలకు తన పర్యటన కోసం బయలుదేరే ముందు, బ్లింకెన్ హమాస్‌తో కొనసాగుతున్న వివాదంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతును పునరుద్ఘాటించారు. తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని ఆయన అన్నారు. అయితే ప్రజాస్వామ్య దేశంగా పౌరులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉంది.

ఈ సందర్భంగా బ్లింకెన్ విలేఖరులతో మాట్లాడుతూ, "ఇజ్రాయెల్ తనను తాను రక్షించుకునే హక్కు బాధ్యతను కలిగి ఉంది, మళ్లీ జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నించాలి. ఏ దేశం తమ పౌరులను చంపడాన్ని సహించదు. మేము దాని వెనుక నిలబడతాము, కానీ ప్రజాస్వామ్యాలుగా, అమెరికా, హానికరమైన మార్గంలో చిక్కుకున్న పౌరులను రక్షించాల్సిన బాధ్యత ఇజ్రాయెల్‌పై ఉంది."

హమాస్ ఉద్దేశపూర్వకంగా పౌరులను మానవ కవచాలుగా ఉపయోగిస్తుందని, పాఠశాలలు, ఆసుపత్రుల క్రింద ఆయుధాలను ఉంచుతుందని బ్లింకెన్ పేర్కొన్నాడు, ఈ పనిని "నమ్మశక్యం కాని సవాలు"గా మార్చింది, అయితే ఆ బాధ్యతను అధిరోహించవలసి ఉంటుంది.

"హమాస్ విరక్తంగా, క్రూరంగా, ఉద్దేశపూర్వకంగా పురుషులు, మహిళలు, పిల్లలను మానవ కవచాలుగా ఉపయోగిస్తున్నారు. హమాస్ వారి యోధులు, ఆయుధాలు, మందుగుండు సామగ్రిని ఆసుపత్రులు, పాఠశాలలు, మసీదుల క్రింద ఉంచుతుంది," అని బ్లింకెన్ చెప్పారు.

"ఇది చాలా సవాలుగా ఉంది, కానీ మేము ఆ బాధ్యతను ఎదగవలసి ఉంటుంది, గాజాలో పురుషులు, మహిళలు, పిల్లలకు హానిని తగ్గించడానికి తీసుకోవలసిన ఖచ్చితమైన చర్యల గురించి మాట్లాడుతాము, ఇది అమెరికా కట్టుబడి ఉంది" అని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన తర్వాత, బ్లింకెన్ జోర్డాన్‌కు వెళ్తాడు. అతను జపాన్, దక్షిణ కొరియా, భారతదేశాన్ని కూడా సందర్శించాల్సి ఉంది.

# గాజాను చుట్టుముట్టిన ఇజ్రాయెల్ సైన్యం

### యూఏఈ అధ్యక్షుడికి ఫోన్ మాట్లాడిన భారత్ ప్రధాని మోదీ..



ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడులతో ప్రారంభమైన ఇరుదేశాల యుద్ధం ఇప్పుడు పతాకస్థాయికి చేరుకుంది. ఇజ్రాయెల్ హమాస్ కేంద్రమైన గాజా నగరంపై ప్రతిదా డులకు దిగడం, అ తర్వాత భూమా ర్గంలో వెళ్లి నగరాన్ని చుట్టుముట్టడం నెల రోజుల్లోనే జరిగిపోయాయి. ఇప్పుడు తాము గాజా నగరాన్ని చుట్టుముట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించుకుంది. దీనిపై హమాస్ తీవ్రంగా స్పందించింది. ఇజ్రాయెల్ సైనికుల్ని సంచుల్లోనే తిరిగి పంపిస్తామని హెచ్చరించింది.

హమాస్ ఉగ్రవాద సంస్థకు కేంద్రంగా ఉన్న గాజా నగరాన్ని ఇజ్రాయెల్ సైనికులు చుట్టుముట్టారని ఇజ్రాయెల్ మిలటరీ అధికార ప్రతినిధి డేనియల్ హగారి తెలిపారు. అలాగే కాల్పుల విరమణ అనేది తమ ఆలోచనల్లోనే లేదని కూడా స్పష్టం చేశారు. గాజాకు మానవతా సాయం అందించేందుకు మార్గాలు తెరవాలని ఓవైపు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, విదేశాంగమంత్రి అంటోనీ బ్లింకెన్ ప్రకటనలు చేస్తున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ సైన్యం ఈ ప్రకటన చేసింది.

మరోవైపు ఉత్తర గాజాలో పోరాటం కొనసాగుతుండగా, వందలాది మంది గాయపడిన విదేశీయులు, భిన్న దేశాల పౌరసత్వం కలిగిన వారు రఫా సరిహద్దు క్రాసింగ్ ద్వారా ఈజిప్ట్ కోసం జరిగిన యుద్ధంలో దెబ్బతిన్న ప్రాంతం నుండి తప్పించుకున్నారు. నిన్న రెండవ రోజున 21 మంది గాయపడిన పాలస్తీనియన్లు, 72 మంది పిల్లలతో సహా 344 మంది విదేశీ పౌరులు సరిహద్దు దాటినట్లు ఈజిప్ట్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై యూఏఈ అధ్యక్షుడితో మాట్లాడిన మోదీ..

ఇజ్రాయిల్-హమాస్ యుద్ధం పశ్చిమాసియాలోనే కాకుండా ప్రపంచానికి పెద్ద సవాలుగా మారింది. తాజాగా ఈ యుద్ధంపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్ ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. ఇరువురు నేతల భద్రత, మానవత పరిస్థితులను త్వరగా పరిష్కరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వం ప్రతీ ఒక్కరికీ ముఖ్యమే అని ప్రధాని మోదీ అన్నారు. "పశ్చిమా సియా పరిస్థితులపై యూఏఈ అధ్యక్షుడు, నా సోదరుడు మొహమ్మద్ బిన్ జాయెద్ మాట్లాడాను. తీవ్రవాదం, క్షీణిస్తున్న భద్రతా పరిస్థితులు, పౌర ప్రాణనష్టంపై మేము తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాము. భద్రత, మానవతావాద పరిస్థితుల్ని పరిష్కరించుకోవాల్సిన అవసరాన్ని మేము అంగీకరిస్తున్నాము. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వంపై ప్రతీ ఒక్కరి ఆసక్తి ఉంది" అని పీఎం మోదీ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ఇజ్రాయిల్ భూభాగంలోకి గాజా నుంచి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు 1400 మందిని ఘోరంగా చంపేశారు. ఆ తరువాత నుంచి గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్ విరుచుకుపడుతోంది. హమాస్‌ని పూర్తిగా ధ్వంసం చేసేదాకా తగ్గేదే లేదని ఇజ్రాయిల్ చెబుతోందన్నారు.

# అమెరికాకు అక్రమంగా భారతీయుల వలసలు..



గత ఏడాది కాలంగా అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన 97వేల మంది భారతీయులను అరెస్టు చేసినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (UCBP) అధికారులు తెలిపారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య ఐదు రెట్లు పెరిగిందని వెల్లడించింది. తాజా అక్రమ వలసలకు సంబంధించి యూసీబీపీ డేటా విడుదల చేసింది. ఈ గణాంకాల ప్రకారం 2019-20లో 19,883 మంది. 2020-21లో 30,662 మంది, 2021-22 మధ్య 63,927 మంది అరెస్టు కాగా, 2022 అక్టోబరు నుంచి 2023 సెప్టెంబరు వరకు 96,917 మంది భారతీయులు అరెస్టయినట్లు యూసీబీపీ తెలిపింది.

ప్రస్తుతం ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం విదేశాలకు వెళున్న వారి సంఖ్య పెరిగింది. అందులోనూ ఎక్కువ మంది భారతీయులకు అమెరికా వెళ్లి చదువుకోవాలని, ఉద్యోగాలు చేసేందుకు అగ్రరాజ్యానికి వెళ్లాలని, అక్కడే స్థిరపడాలనే కోరికలు ఉంటాయి. మిగతా దేశాలతో పోలిస్తే అమెరికాలోనే ప్రవాస భారతీయులు ఎక్కువగా ఉంటారు. యూఎస్‌లో వేగంగా పెరుగుతున్న మాట్లాడే భాషల్లో తెలుగు ఉండటం గమనార్హం. అయితే తాజాగా యూఎస్ కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాలో ఓ ఆసక్తికరమైన అంశం వెల్లడైంది.

పట్టుబడిన భారతీయులలో 30,010 మంది కెనడియన్ సరిహద్దు దాటేందుకు ప్రయత్నించగా, మెక్సికన్ సరిహద్దు నుంచి ప్రవేశించేందుకు 41,770 మంది ప్రయత్నించారు. మిగిలిన వారు అమెరికా ప్రధాన భూభాగానికి చేరుకున్న తర్వాత పట్టుబడ్డారు. ఇదే సమయంలో 730 మంది పిల్లలు(పెద్దల తోడు లేకుండా) అక్రమంగా వెళ్లాలనుకుని పోలీసుల కంటపడ్డారు. ఫలితంగా అరెస్ట్ అయ్యారు.

# చంద్రబాబు పై అక్రమ కేసులు

## ఫిర్యాదుదారులంతా జగన్ మనుషులే

**స్కిల్ డెవలప్మెంట్ కేసు**
కె. అజయ్ కల్లాం రెడ్డి
ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, చైర్మన్

**ఫైబర్ గ్రిడ్ కేసు**
పి. గౌతమ్ రెడ్డి
ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ , చైర్మన్

**ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు**
ఆళ్ల రామకృష్ణా రెడ్డి
వైకాపా ఎమ్మెల్యే , మంగళగిరి

**ఎసైన్డ్ భూముల కేసు**
ఆళ్ల రామకృష్ణా రెడ్డి
వైకాపా ఎమ్మెల్యే , మంగళగిరి

**మద్యం విధానంపై కేసు**
డి. వాసుదేవ రెడ్డి
ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ

**ఇసుక విధానంపై కేసు**
వీజీ వెంకట రెడ్డి
గనుల శాఖ డైరెక్టర్ , ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ ఎండీ

# రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్న పిచ్చి జగన్



ప్రజల దృష్టి మరల్చేందుకే
తప్పుడు కేసులు పెడుతున్న సైకో

